డాక్టర్ కృష్ణ మూర్తికి వాసనసభ శ్రద్ధాంజలి

హైదరాబాద్, ఫిబ్రవరి 20

ఆంధ్రవిశ్వవిద్యాలయ మాజీ వైస్ చాన్సలర్ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మెన్ డాక్టర్ వి.ఎస్. కృష్ణ మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ రాష్ట్రశాసనసభ ఈరోజు తీర్మానాన్ని ఆమోదించింది. స్పీకర్ శ్రీ కాళేశ్వర్ రావు సమావేశానికి అధ్యక్షత వహించారు. సమావేశ ప్రారంభంలో కాళేశ్వర్ రావు డాక్టర్ కృష్ణ అకాల మరణాన్ని ప్రస్తావించారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, జి. యల్లమందారెడ్డి (కాం), ఆరోగ్యమంత్రి పి.వి.జి. రాజు, జి.లచ్చన్న (స్వ), ఎమ్.ఆర్ అప్పారావు (కాం), వావిలాల గోపాలకృష్ణయ్య గారలు డా॥ కృష్ణకు శ్రద్ధాంజలి ఘటించారు. సభ్యులంతా నిలబడి రెండు నిముషాలు మౌనాన్ని పాటించారు.

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

1 వ బహుమతి రు. 1,00,000

కళ్ళికోట లాటరీ

డ్రా: 11-6-61

గత డ్రాకు నేను స్వయముగా వెళ్ళినాను.

1 అడ బంగారు, పదవేలు శ్రీ జి. రాజన్న జమ్మికుంట, కరీంనగర్ జిల్లా.

మొత్తం రు. 6,40,675 యిచ్చిరి.

టిక్కెటు 1 టి రు. 1/-, 3 టి 2/9, 6 టి 4/8, 19 టి. 10/-, 76 టి 36/-

ఈ క్రింది చీఫ్ డిస్ట్రిబ్యూటర్ కు డబ్బు పంపండి,

సిక్కిం లాటరీ డ్రా 20-5-61 టిక్కెట్లు పై ధరలకు లభించును.

గుంటూరు ఎతిరాజులు. శ్రీ పాండురంగా జనరల్ స్టోర్స్, మెయిన్ రోడ్, విజయవాడ-1.

సంపుటి: 14 సంచిక: 49 : : హైద్రాబాద్, మంగళవారం 21-2-1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

# రు.2.5 కోట్ల లోటుతో 1961-62 రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదన

రాష్ట్ర శాసనసభలో ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి 1961-62 సంవత్సరపు బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్న దృశ్యం.

## రాష్ట్రశాసనసభ బడ్జెటుసమావేశ ప్రారంభం

### తరుగుభర్తీకి క్రొత్తపన్ను లేవీ లేవు

### ఖర్చు కుద్దేశించిన రు. 34.55కోట్లలో ప్రణాళికాపథకాలకు రు.27.44కోట్లు కేటాయింపు

హైద్రాబాద్, ఫిబ్రవరి 20

రు. 2.5 కోట్ల లోటుతో ఆంధ్రప్రదేశ్ 1961-62సంవత్సర బడ్జెట్ నూతన పన్ను లేవీ లేకుండా రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిచే నేటి సాయంత్రము రాష్ట్రశాసనసభలో ప్రవేశపెట్టబడింది.

బడ్జెట్ అంచనాల ప్రకారము యీ సంవత్సర నికరాదాయము రు. 85.12 కోట్లు, కాగా ఖర్చులు రు. 87.62 కోట్లు ఉంది. 1961-62లో వేయబడిన ఆదాయ అంచనాల ప్రకారము పొదుపు ఉద్యమంద్వారా లభించు రు. 2.5 కోట్లు కాక రు. 12 కోట్లు ప్రజలనుండి ఋణము సేకరించుటకు తల పెట్టబడింది. అంతే కాకుండ రిజర్వు బ్యాంకునుండి, జీవిత భీమాసంస్థనుండి అప్పుకూడ తీసికోబడినదని ఆర్థికమంత్రి వెల్లడించారు.

1961-62 సంవత్సరానికై పెట్టుబడి ఖర్చు రు.840 55కోట్లని ఇందులో రు. 27.44 కోట్లు ప్రణాళిక స్కీముల కని మిగతా మొత్తము జమీన్ దారీ నష్టపరిహారము ఎరువుల ఫ్యాక్టరీ స్థాపన కార్యాలయ భవనాల నిర్మాణానికి ప్రత్యేకించబడినదని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. కొత్తగూడెంలో స్థాపించదలచిన ఎరువుల ఫ్యాక్టరీ ప్రయివేటు విభాగానికి అలాట్ చేయబడగలదని దీనికై ప్రత్యేకించబడిన డబ్బు తెలంగాణా ప్రాంత డెవలప్‌మెంటు స్కీములకై వినియోగించబడగలదని ఆర్థికమంత్రి సూచించారు.

1960-61 సంవత్సరపు రాబడి రెవిన్యూ ఖాతా క్రింద రు 87.80 కోట్లు బడ్జెటులో అంచనా వేయబడిన మొత్తము రు. 81.72కోట్లేను, అనగా రు. 6.08 కోట్లు హెచ్చు కాన్పిస్తున్నది. ఆదాయము పన్ను అమ్మకము పన్ను స్టాంపుల అమ్మకమువల్ల ఈ ఆదాయము సమకూడినది.

1960-61లో అంచనా వేయబడిన రు. 26 లక్షలలోటు సుమారు రు.1.68 కోట్ల నికరమైన మిగులు వచ్చినదని వీరు వెల్లడించారు.

1961-62 సంవత్సరపు రాష్ట్ర బడ్జెట్ 70 సంవత్సరాలు ఆ పైబడి వయస్సుగల అనాథలకు పెన్షన్ సౌకర్యాల కల్పిస్తున్నది. ఆర్థిక మంత్రి ఈ బడ్జెట్ లో రు. 8 లక్షలు ఇట్టివయస్సు మళ్ళి ఇతర ఆధారాలు లేనివారికై పెన్షన్ ఇచ్చేందుకు ప్రత్యేకించారు. హరిజన సంక్షేమానికై రు. 20లక్షలు క్రితం సంవత్సరంవలెనే ఈఏడు ప్రత్యేకింపబడటమేకాక షెడ్యూల్డుకులాలు వెనుకబడిన తరగతుల విద్యార్థులకై గేమ్స్ లైబ్రరీ ప్రత్యేకఫీజు లేకుండా చేయబడినది. 1951 జూన్ నుండి ఈ మినహాయింపు అమలులోనికి వస్తుంది. ఈనిమిత్తమై రు. 5 లక్షలు ప్రత్యేకింపబడినవి. రాష్ట్రం లోపలి మరియు ఆవలి తెలుగు భాషా సంస్థలకై రు. 2.25 లక్షలు ప్రత్యేకింపబడినవి. రాష్ట్ర సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీ, లలితకళా అకాడమీలకు గ్రాంట్లు పూర్వంకన్నా పెంచబడినవి. జిల్లా కేంద్రాలలో థియేటర్ల నిర్మాణానికి రు. ఒకలక్ష కేటాయించబడినవి. సాంకేతిక మరియు వృత్తి కళాశాలలో చదివే బీద విద్యార్థులకు విద్యాభ్యసనను కొనసాగించేందుకై అప్పుల ఇవ్వడానికి వర్తమాన ఆర్థిక సంవత్సరంలో రు 2 లక్షలు ప్రత్యేకింపబడగా 1961-62 లో ఈ మొత్తం రు. 4 లక్షలకు పెంచబడినది. తెలంగాణాలో మున్సిపాలిటీలు వసూలు చేసే టోలుటాక్సును రద్దుచేయడానికి నిర్ణయించబడి ఇందుకై బడ్జెటులో రు. 16 లక్షలు ప్రత్యేకింపబడినవి. ఈ మొత్తం టోలుపన్ను రద్దు వల్ల కలిగే నష్టాన్ని పూడ్చుటకు వినియోగింపబడుతుంది.

మూడవ ప్రణాళిక ప్లానింగ్ కమిషన్ చే ధ్రువీకరించబడిన రాష్ట్ర మూడవపంచవర్షప్రణాళిక రు. 305 కోట్ల వ్యయంతో కూడుకొన్నది. ఇందులో రు. 120 కోట్ల వరకు రెండవ ప్రణాళికలో ప్రారంభించిన పనుల పూర్తిచేయుటకు ఖర్చు చేయబడవలెను. ఈ ప్రణాళికలో వ్యవసాయం ఇరిగేషన్ తర్వాత విద్యుచ్ఛక్తి పథకాలకు ప్రాధాన్యం ఇవ్వబడినది. మూడవ ప్రణాళికలో నాగార్జున సాగర్‌కు రు. 45 కోట్లు శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రికల్ స్కీముకు రు. 8 కోట్లు ఎగువ శీలేరువిద్యుచ్ఛక్తి పథకానికి రు. 7 కోట్లు పోచంపాడు ప్రాజెక్టుకై రు. 4 కోట్లు వంశధార ప్రాజెక్టుకై రు. 3 కోట్లు ప్రత్యేకింపబడినవి.

రాష్ట్ర మూడవప్రణాళికకై కేంద్ర సహాయం రు. 200 కోట్ల వరకు ఉండగలదని ఆశింపబడుతున్నట్లు ఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డి సూచించారు. మిగతా రు. 105 కోట్లు అదనపు పన్నుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వము సేకరింపవలెను. లేదా ఋణాలు తీసుకోవడం తానుఈవరకు ఇచ్చినఅప్పుల వసూలు చేసుకోవడం ద్వారా పూర్తి చేయాలి. ఇట్టి వివిధ వనరుల ద్వారా రు. 90 కోట్ల వరకు సేకరించ వచ్చని ఆశింపబడుతున్నది. మూడవ ప్రణాళికలో రు. 38 కోట్ల మేరకు అదనపు పన్నుల వేయవలసి రాగలదు.

ఆర్. టి. సి-

1961 – 62 రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ రాబడి రు. 750 లక్షలు ఉండగలదనిఅంచనా. ఇందులో నిర్వహణ వ్యయం రు. 120 లక్షలు డిప్రిసిడేషన్ రు. 633.5 లక్షలు పోగా నికర ఆదాయం రు. 66.43 లక్షలు ఉంటుంది. 1960 – 61 లో పశ్చిమ గోదావరి జిల్లాలో రోడ్డురవాణా జాతీయీకరణ పూర్తి చేయబడినది. 1961 అక్టోబర్ వరకు గుంటూరు జిల్లాలో గూడా రోడ్డురవాణా జాతీయీకరణ ముగించ బడుతుంది.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు సగటు ఆదాయం 1961 – 62 సంవత్సరానికి రు. 7.33 కోట్లు ఉండగలదని ఆర్థిక మంత్రిఅంచనావేశారు. బోర్డుచేతుల్లో రు. 4.10 కోట్ల మేరకు విద్యుచ్ఛక్తి పథకాలున్నాయి. ఇందులో రు. 1.41 కోట్లు ఒరిజినల్ స్కీములు రు. 4.16 కోట్లు విద్యుచ్ఛక్తి పంపకానికి సంబంధించినవి రు. 1.23 కోట్లు విస్తరణకు సంబంధించినవి కలవు. రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ విద్యుచ్ఛక్తిబోర్డు ఆదాయాలను గూడా లెక్కలోనికి తీసుకుంటే 1961 – 62 లో రాష్ట్ర ఆదాయం రు. 100 కోట్లకు పెరుగుతుంది. గత ఐదు సంవత్సరాలలోగా రాష్ట్ర ఆయవ్యయాలు అధికముగా పెరిగాయని ఆర్థికమంత్రి పేర్కొంటారు.

ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రతిపాదించిన అనంతరం శాసనసభ సమావేశం ఫిబ్రవరి 23 కు వాయిదా పడినది

### 1961-62 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్

(రూపాయలు లక్షలలో)

| | 1959-60 | 1960-61 బడ్జెట్ అంచనాలు | 1960-61 సవరించబడిన అంచనాలు | 1961-62 బడ్జెట్ అంచనాలు |
|---|---|---|---|---|
| ప్రారంభ మొత్తము | 59550 | (-) 46910 | 151.65 | (-)7.61.38 |
| రెవెన్యూ అకౌంటుపై రాబడి, ఖర్చు:- | | | | |
| (1) రాబడి— | 8194.40 | 8172.33 | 8179.76 | 8512.54 |
| (2) ఖర్చు— | 7432.81 | 8193.02 | 8612.05 | 8762.93 |
| (3) మిగులు(+) కొరత(-)(+) | 731.59 | (-)25.69 | (+)167.71 | (-)250.39 |

## పారిశ్రామికాభివృద్ధికి 3 కార్పొరేషన్లు

### ఆర్థికమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి వెల్లడి

హైద్రాబాద్, ఫిబ్రవరి 20

భారీ మరియు మధ్యతరగతి పరిశ్రమలకై ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్, లఘుపరిశ్రమల అభివృద్ధికార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ ఖనిజ సంపదల అభివృద్ధి కార్పొరేషన్ అను మూడు కార్పొరేషన్‌లను స్థాపించుటకు రాష్ట్రప్రభుత్వముద్దేశించిందని ఆర్థికమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

రు. ఒకకోటి ప్రాథమిక పెట్టుబడితో ప్రారంభించబడిన పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ పెట్టుబడిని రు. 8 కోట్లకు పెంచుతారట. రాష్ట్రములో అవసరమగు పారిశ్రామిక వాతావరణమును సృష్టించుటే యీ కార్పొరేషన్ ముఖ్యోద్దేశం.త్వరలో రిజిష్టరు చేయబడనున్న లఘు పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ రు. 50 లక్షల ప్రాథమిక పెట్టుబడితో ప్రారంభింపబడగలదని రెడ్డిగారు చెప్పారు.

రాష్ట్రఖనిజ సంపదాభివృద్ధికార్పొరేషన్ కూడా రు. 50 లక్షల మూలధనంతో ప్రారంభింపబడుతుందని, ఈకార్పొరేషన్ రాష్ట్రంలో లభ్యమగు వివిధ ఖనిజముల అభివృద్ధికై ఉద్దేశింపబడిందని శ్రీబ్రహ్మానందరెడ్డి అన్నారు.

రాష్ట్రము పారిశ్రామికంగా మిక్కిలి వెనకబడి యుండుటను ప్రభుత్వమునకు బాగా తెలుసని, పారిశ్రామికంగా అభివృద్ధిపరచుటకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేయుచున్నదని, రాష్ట్రంలో ప్రయివేటు పరిశ్రమలుఅభివృద్ధిచెందుటకు కారణాలేవో పరిశీలించిన పిదప పారిశ్రామిక వేత్తలకు విద్యుచ్ఛక్తిని తక్కువ రేటుతో సరఫరా చేయుటకు, అమ్మకపు పన్నులో తగుమార్పులు చేయుటకు, సరసమైన ధరలకు భూమిని లభింపచేయుటకు, యింకా అవసరమగుసౌకర్యాల నిచ్చుటకు ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించిందని, ఈపథకవివరాలు సిద్ధంచేయబడుచున్నవనిశ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

పాలనా యంత్రాంగమును గూర్చి ప్రస్తావించి రోజురోజుకు పెరుగుచున్న అవసరాల కనుగుణ్యంగా ఎప్పటికప్పుడు అది సవరించబడుచున్నదని, అయినా సరిచేయవలసిన విషయాలుఇంకాకొన్నిఉన్నాయని,ప్రభుత్వముచే యేర్పాటుచేయబడిన "పరిపాలనా సంస్కరణల సంఘ సలహాలు ఉప ముఖ్యమంత్రి అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం పరిశీలనలో యున్నవని, వాటిపై ప్రభుత్వం త్వరలోనే అంతిమ నిర్ణయంకూడా తీసికోగలదని చెప్పారు.

అంచలవారిగా సచివాలయ, ప్రభుత్వశాఖల అధికారులను సంలీనం చేయాలని, ఆర్థిక అధికారాలనువారికి దత్తంచేయాలని, ఆర్థిక ప్రొసీజర్లను సులభతరం చేయాలని, కొన్నిప్రభుత్వ శాఖలను పునర్నిర్మించాలని పరిపాలనా సంస్కరణల సంఘం సూచించింది.

రాష్ట్రమండలి ఆదాయమార్గాలను ప్రస్తావిస్తూ ప్రత్యేకంగా గతసంవత్సరము సంతృప్తికరంగా లేకుండిన వన్నారు శ్రీబ్రహ్మానందరెడ్డి. అందువల్ల రిజర్వుబ్యాంకు సహాయముపై ఆధారపడవలసి వచ్చిందని కూడా ఆయన తెల్పారు.

మార్చి 1961 మాసాంతమునకు ప్రభుత్వ ఋణ మొత్తం రు. 280.89 కోట్లు కాగలదని, 1961-62 బడ్జెట్ అంచనాల ప్రకారం వచ్చే సంవత్సరం చెల్లించ బడవలసిన వివిధఋణమొత్తాలకు రు. 45.57కోట్లు ప్రత్యేకించబడిందని, ప్రభుత్వ ఋణం హెచ్చుభాగం నీటిపారుదల ప్రాజెక్టులు; జల,యంత్ర విద్యుచ్ఛక్తి కేంద్రాలు, భవనాలు, ఫ్యాక్టరీలు,తిరిగి రాబట్టుదు ఋణాలు అడ్వాన్సులు,లిక్విడ్ అసెట్ల రూపంలో పూర్తి చేయబడుతుందని, ప్రస్తుతం యీ ఋణాలకై చెల్లించవలసిన వడ్డీ మొత్తం రు. 814 కోట్ల వరకు ఉందని శ్రీబ్రహ్మానందరెడ్డి చెప్పారు.

## ఒరిస్సా కాంగ్రెస్-గణతంత్ర మిశ్రమ మంత్రి మండలి

### నేడే రాజీనామా సమర్పించుటకు నిర్ణయం

భువనేశ్వర్, ఫిబ్రవరి 20

ఒరిస్సా కాంగ్రెస్-గణతంత్ర మిశ్రమమంత్రివర్గ రాజీనామాను ఫిబ్రవరి 21 న ఒరిస్సా ముఖ్యమంత్రి డా॥ హరేకృష్ణ మెహతాబ్ సమర్పించనున్నట్లు ఇచట విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

గతరాత్రి డా. మెహతాబ్ ప్రొద్దుపోయేవరకు ఉత్కళ్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బిజయానంద్ పట్నాయక్‌తో చర్చలు జరిపిన తర్వాతనే యీ నిర్ణయం గైకొనబడిందట. ఫిబ్రవరి 21 నసే మంత్రివర్గ రాజీనామాను సమర్పించాలని, ఆరోజు బడ్జెట్ ప్రవేశపెట్ట గూడదని వీరిద్దరు పరస్పర సంప్రదింపుల సందర్భంగా అంగీకరించారని తెలిసింది.

గవర్నర్ సందేశమునకు అభినందన తీర్మానమున శాసనసభచే నేడే ఆమోదింప జేయాలని కూడ నిర్ణయించబడింది. కాంగ్రెస్ ఏక పక్ష ప్రభుత్వమును స్థాపించుటకు తనంతకు తాను ప్రయత్నించక మధ్యాంతర ఎన్నికలకు సంసిద్ధం కాగలదనికూడ తెలియుచున్నది.

శ్రీ బిజయానంద్ పట్నాయక్‌కు తనకు మధ్య జరిగిన అంగీకారమును డా॥ మెహతాబ్ టెలిఫోన్ ద్వారా నిన్ననే కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డికి తెలియజేశారు.

అయితే నిన్న సాయంత్రం ఢిల్లీనుండి తిరిగి రాగానే ఉత్కళ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పట్నాయక్ విలేఖరులతో ముచ్చటిస్తు బడ్జెట్ సమావేశాంతంవరకు ప్రస్తుత మంత్రివర్గం కేర్ టేకర్ ప్రభుత్వంగా వ్యవహరించాలన్నారు.

కేర్ టేకర్ ప్రభుత్వ విధులేవో ఆయన తెలియజేయలేదు. కాని మిశ్రమ ప్రభుత్వ ప్రత్యర్థి ఒకరు మాట్లాడుచు ఏ బడ్జెట్ అయినా సామ్యవాద సిద్ధాంతానుసారము లేదని కాంగ్రెస్ తలంచినచో వారు ఓటు చేయరని తెలిపారు.

21 మాసాలుగా సాగుచున్న మిశ్రమ మంత్రి వర్గము రాజీనామాను రేపు గవర్నర్‌కు అందజేయాలని ఒరిస్సా కాంగ్రెస్ శాసన సభా పక్షం డా॥ మెహతాబ్‌కు నేడు సూచించింది.

ప్రస్తుత మంత్రివర్గమును రద్దుపరచిన తర్వాత వేరే మంత్రివర్గమును నిర్మించు విషయం పరిశీలించబడగూడదని కూడ నిర్ణయించ బడింది.

అంతకుక్రితం జరిగిన పార్టీ సమావేశంలో తమ నాయకుని యందు సంపూర్ణవిశ్వాసమున్నందున రాజీనామా నంగీకరించ నిరాకరించ బడింది. గతరాత్రి డా॥ మెహతాబ్, ఉత్కళ్ కాంగ్రెసు అధ్యక్షులమధ్య కుదిరిన అంగీకారానంతరం యీ నిర్ణయాలు పార్టీ సమావేశంలో చేయబడినవి.

## జబల్‌పూర్ సంఘటనలపై విచారణ

కాంగ్రెస్ కార్యవర్గ ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లోను మరికొన్ని స్థలాలలోను ఈ మధ్య జరిగిన వర్గ కలహాలపై సమగ్ర ఉన్నతాధికార విచారణను జరిపించాలని నేరస్థుల శిక్షించాలని కాంగ్రెస్ కార్యవర్గం కోరినది. జబల్‌పూర్ సంఘటనలపై కాంగ్రెస్ కార్యవర్గం చేసిన తీర్మానంలో పై ప్రతిపాదనను చేసినది.

## ఆంధ్రప్రదేశ్ సచివాలయ భవనం

### బేగంపేటలో వలయాకారముగా నిర్మించుటకు మంత్రిమండలి నిర్ణయం

### ఏర్ కండిషన్ చేసే తలంపు

హైద్రాబాద్, ఫిబ్ర 20

రాష్ట్ర సచివాలయ భవనాన్ని బేగంపేట ప్రాంతంలో నిర్మించాలని నేడు ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి సమావేశంలో నిర్ణయించబడింది.

ఈ భవన నిర్మాణమునకై సిద్ధము చేయబడిన 7ప్రణాళికలను పరిశీలించిన పిదప వలయాకారములోనున్న ఒక ప్రణాళికను మంత్రి మండలి ఎన్నుకుంది.

నూతన భవనము 100 చదరపు ఎకరములు స్థలముపై నిర్మించబడుతుంది. మొదట మూడు అంతస్తులు మాత్రమే నిర్మింపబడినప్పటికి మరో రెండంతస్తులనిర్మాణమునకువీలుకల్పించబడుతుందట. ప్రణాళిక ప్రకారము విశ్రాంతి గదులు, ఆటల గదులుకూడ యీ భవనంలో నిర్మించబడతాయి.

ఇంకో విశేషం: భవనమంతా ఏర్ కండిషన్ చేయబడును.

భవన నిర్మాణము యీ సంవత్సరమే ప్రారంభింపబడుతుందని ఒక అధికారి విలేఖరులకు తెలిపారు. ఇందుకై ప్రస్తుత సంవత్సర బడ్జెటులో రు. 80 లక్షలు ప్రత్యేకించబడినవని కూడ ఆయన చెప్పారు.

ఈసంవత్సరం నవంబర్ మాసంలో ఢిల్లీయందు జరుగనున్న పారిశ్రామిక ప్రదర్శనంలో పాల్గొనాలని కూడ మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

——

## ద్విసభ్య నియోజక వర్గాల రద్దు

### లోకసభచే బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

దేశములో ద్విసభ్య నియోజక వర్గాలను రద్దుపరచి వాటి స్థానే ఏకసభ్య నియోజక వర్గాలను ఏర్పాటు చేయు నుద్దేశించిన బిల్లును నేడులోకసభ ఆమోదించింది.

ద్విసభ్య నియోజక వర్గాలను విభజించుటకు డిలిమిటేషన్ కమిషనును ఏర్పాటు చేయాలని కమ్యూనిస్టు తెచ్చిన సవరణ అత్యధిక మెజారిటితో నిరాకరించబడింది. మద్రాస్ సభ్యుడు శ్రీ టి. తంగమణి తెచ్చిన యీసవరణను నిరాకరిస్తూ విభజన పనులు డిలిమిటేషన్ కమిషన్ కన్నా ఎలక్షన్ కమిషన్ శీఘ్రకాలములో పూర్తిచేయగలదని న్యాయశాఖమంత్రి శ్రీ ఎ.కె. సేన్ తెలిపారు.

నేటి నుండి ప్రారంభము:

న్యూఢిల్లీ, నాట్యశాస్త్రాలెట్ సెంటర్ వారిది

కృష్ణలీల (నృత్యనాటిక)

హైద్రాబాద్, పబ్లిక్ గార్డెన్సులో

ప్రతిరోజు సా॥ 7 00 గంటలకు.

మద్రాసు, బెంగుళూరులలో విజయోత్సవము జరుపుకొనియున్నది.

హిందు, మద్రాసు; పంచరంగులలో ఇంపైన దృశ్యములు, రివాల్‌వింగ్ స్టేజి నూతన సన్నివేశములు, శాస్త్రీయమైన సంగీతము: ఇండియన్ ఎక్స్‌ప్రెస్: బెంగుళూరు: సంభ్రమాశ్చర్యములుగొల్పు శాస్త్రీయమైన పాటలు నృత్యములుబురగలవు

ప్రవేశ రుసుము: రు. 5-00, 3-00, 2-00 & 1.00.

సంప్రదింపులకు:

ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం, ఫోన్: 6284, హైద్రాబాద్.

## షార్ట్ హాండ్ - టైపుపరీక్షల ఫలితాలు

హైద్రాబాదు, ఫిబ్ర 21

1960 అక్టోబర్ మాసంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర-సాంకేతికవిద్య, శిక్షణ సంస్థచే తెలంగాణ ప్రాంతమునకై నిర్వహింపబడిన షార్టుహాండ్, టైప్ పరీక్షల ఫలితాలు క్రింద నీయబడినవి.

ఇంగ్లీషు షార్టుహాండ్ గంటకు 80 పదముల వేగం

ప్రథమ శ్రేణి: 96 196 345 1302 1916 2045 71 84.

ద్వితీయ శ్రేణి: 202 830 999 1012 1244 1313.

తృతీయ శ్రేణి: 113 27 29 63 98 201 3 76 338 40 42 87 93 409 10 44 558 59 738 75 826 43 49 72 901 45 1000 4 13 39 1130 1301 8 12 15 43 1425 99 1516 44 48 2044 58 62 68 69 72 75 81 86 2239 42 43 44 55 59.

ఇంగ్లీషు షార్టుహాండ్ గంటకు 100 పదముల వేగం

ప్రథమశ్రేణి: 832 మాత్రమే.

ద్వితీయ శ్రేణి: 391 851 1318 1404 2145.

తృతీయ శ్రేణి: 351 88 90 423 853 1728 1820 2139.

ఇంగ్లీషు షార్ట్‌హాండు - గంటకు 120 పదముల వేగం

ప్రథమశ్రేణి: 2094 2103 35 2230.

ద్వితీయ శ్రేణి: 838 1326.

తృతీయ శ్రేణి: 133 415 839 1140 1322 1550 2008 34 2111 14 38.

ఇంగ్లీషు షార్ట్‌హాండ్ - గంటకు 150 పదముల వేగం

ప్రథమ శ్రేణి: నిల్.

ద్వితీయ శ్రేణి: 1330 మాత్రమే.

తృతీయ శ్రేణి: నిల్.

ఇంగ్లీషుటైప్ రైటింగ్ - గంటకు 30 పదముల వేగం

ప్రథమ శ్రేణి: 4 14 60 63 71 74 77 78 79 81 88 96 136 41 42 92 97 202 7 31 68 76 77 91 321 24 25 37 38 439 44 46 86 99 505 24 31 44 58 70 71 72 85 624 39 57 77 728 911 19 24 34 41 44 45 47 52 64 75 82 91 92 98 99 1000 4 31 1153 60 65 80 82 1228 30 38 44 1308 11 43 61 68 69 74 85 1429 36 48 57 65 69 72 86 99 1501 6 15 17 18 19 62 76 78 83 90 92 1621 30 34 67 68 1749 52 58 1813 14 22 42 61 92 1933 63 2320 32 34 47 48 60 66 68 69 70 73 76 79.

ద్వితీయ శ్రేణి: 6 25 82 84 85 99 102 38 45 60 89 95 98 99 200 8 24 32 59 63 81 92 94 313 20 32 433 35 42 51 57 64 87 502 22 25 32 38 45 59 61 65 67 84 92 95 606 34 38 63 702 3 13 14 16 21 24 36 910 21 28 38 43 50 51 72 1018 19 40 68 99 1121 43 57 59 66 71 83 86 87 1207 8 42 62 1310 13 41 46 66 82 88 1432 34 37 47 51 52 61 64 76 77 83 90 92 98 1505 7 8 10 16 20 24 31 66 79 81 1623 29 38 40 43 51 73 1747 54 56 71 90 1800 3 5 7 11 15 23 37 41 43 65 74 1900 2 7 25 27 30 34 88 2316 18 41 43 50 56 63 74 78

తృతీయ శ్రేణి: 5 13 16 17 27 32 57 83 90 93 135 44 46 51 54 59 85 88 96 201 9 14 16 22 36 41 43 54 60 65 67 69 73 75 93 311 30 36 429 31 34 37 45 47 48 52 58 60 62 85 88 91 95 503 10 14 37 41 42 43 53 60 62 65 69 81 82 87 88 91 608 9 25 26 36 54 59 60 66 69 70 71 74 87 91 92 715 20 22 25 34 920 23 29 31 33 35 36 37 39 40 58 61 80 81 87 88 95 1001 8 16 39 61 65 70 1101 7 24 38 49 50 55 56 64 70 74 81 84 85 1215 16 20 21 31 34 40 49 50 63 69 1309 53 54 63 71 73 80 1433 41 42 44 46 59 70 73 87 93 1500 2 9 14 23 25 29 68 75 80 82 84 95 99 1622 24 32 36 37 44 52 53 55 59 52 63 65 69 1745 48 50 51 57 60 61 64 65 66 67 68 70 72 76 78 79 80 81 82 86 88 89 93 94 95 1810 21 24 26 27 38 44 45 54 71 73 83 91 1906 18 19 21 23 29 35 36 40 41 45 49 58 64 84 2313 21 27 36 37 49 54 61 77 80.

4 వ పేజీ చూడుడు

## కళాశాలలందు ఫీజు హెచ్చింపు

రానున్న విద్యాసంవత్సరంనుండి అమలు

హైద్రాబాదు, ఫిబ్ర 20

1961-62 విద్యా సంవత్సరంనుండి నూతనముగా కళాశాలలందు ప్రవేశించు విద్యార్థుల ట్యూషన్ ఫీజు హెచ్చింపబడుతుందని ఉస్మానియా విశ్వకళా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ డి ఎస్. రెడ్డి నిన్న ఇచట తెలిపారు.

అన్నికోర్సులకు రానున్న 4సంవత్సరాలలో యీఫీజు హెచ్చింపుపర్తిస్తుంది. కాని ఈ సంవత్సరం ప్రవేశించిన విద్యార్థులకు మాత్రం యిది నర్తించదని ఆయన చెప్పారు. విశ్వవిద్యాలయమందు పనిచేయు నాన్ గజిటెడ్, వాలుగవతరగతి ఉద్యోగులకు వేతనాలు అధికంచేయు నుద్దేశంతో యీహెచ్చింపు తలపెట్టబడినట్లు రెడ్డిగారు విదితంచేశారు. రాష్ట్రప్రభుత్వ గ్రాంటును హెచ్చుచేయుటకై యీమధ్య అభ్యర్థించగా నిరాకరించిందని విశ్వవిద్యాలయఉపాధ్యాయులతోపాటు యితరఉద్యోగుల వేతనాలు హెచ్చించు విషయంలో కీ॥శే॥ డా॥ కృష్ణా కూడ అనుకూలత తెలియయుండిరని ఫీజునధికంచేయకున్న విశ్వవిద్యాలయాదాయము పెంచు మార్గాంతరమేదీలేదని, ఫీజు నభివృద్ధిచేయు విషయంలో సలహానిచ్చుటకు ఒక సంఘం నియమించబడిందని, యీ సంఘం తమనివేదికను మార్చి లేక ఏప్రిల్ మాసంలో సమర్పిస్తుందని డా॥ డి. ఎస్. రెడ్డి తెలిపారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు ఆదాయములభించు ప్రయివేట్ ఆధారాలేవీ లేనందున శాశ్వత నిధి నొకదానిని యేర్పాటుచేయుటకు ఉపాధ్యక్షులు సూచించారట. వీరి సూచన తెలంగాణ ప్రాంతీయ సంఘ ఆమోదంపొంది ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉందట. ఒకవేళ ప్రభుత్వము యీసూచన నంగీకరించిన తెలంగాణ సెక్యూరిటీలనుండి రు. 3 కోట్లు నిధి యేర్పాటుచేయబడి అట్టి దర్శిన్యాన్ని లాభదాయకమైనవిధంగా పెట్టుబడికై వినియోగించి విశ్వవిద్యాలయమునకు శాశ్వత ఆదాయము కల్పించబడుతుందని ఆయనఅన్నారు.

## ప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలి

ఎన్నిక వివరాలు

హైద్రాబాద్, ఫిబ్ర 20

స్థానిక ఆంధ్ర ప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలి సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికయినారు. శ్రీ ఆర్. సత్యనారాయణగుప్త (ప్రదేశ్ ధాన్యం విత్తనాల వర్తకుల సంస్థ గౌరవకార్యదర్శి) శ్రీ పి. ఆర్. ఎస్. మణ్యం (మద్రాసు సర్కిల్ టైప్ డీలర్స్ సంస్థ) శ్రీ దండు కృష్ణమూర్తి (అర్యన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్) శ్రీ దండు వెంకటేశ్వరరావు (పెంటోజెం యిండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్) మెసర్సు సురాజ్‌మల్ దూల్చంద్ (వస్త్రవ్యాపారులు) మెసర్సు స్వర్ణ యిండస్ట్రీస్. శ్రీ ఉమ్మాలాల్ యం. దయామ శ్రీ మోతీలాల్ అగర్వాల్ (వస్త్రవ్యాపారులు).

సంస్థ పాలకవర్గానికి శ్రీ ఘనశ్యాందాస్ జె. షా (హైద్రాబాదు రేడియో హౌస్), ఎన్నికయినారు వీరే ఫెడరేషన్ ప్రతినిధిగా రాష్ట్రప్రభుత్వంఏర్పాటుచేసినస్టేట్ కౌన్సిల్‌లో వ్యవహరిస్తారు. ఈ కౌన్సిల్ వాణిజ్యవృద్ధికి శిక్షణ యిచ్చేందుకు ప్రభుత్వంచే నెలకొల్పబడిన సంఘం.

## దేశంలో వైద్యుల రిజిస్ట్రేషన్ ఒకే పద్ధతిలో జరగాలి

డా. ఆర్.పి. మిశ్రా సలహా

హైద్రాబాదు, ఫిబ్ర 20

రాష్ట్రహోమియో వైద్యులసంస్థ తెలంగాణాశాఖ సభ్యులు, కేంద్రసంస్థ అధ్యక్షులు డా. ఆర్. పి. మిశ్రా గౌరవార్థం యిక్కడబృందావన హోటల్‌లో విందు చేశారు ఆయన దేశంలో హోమియో పద్ధతి వున్నస్థానాన్ని అవగాహన చేసుకొనుటకు పర్యటిస్తూ మార్గమధ్యంలో యిక్కడకు వచ్చారు విందుసభకు అధ్యక్షతవహించిన శ్రీ టి. శేషాచారి అతిథిని ఆహూతులకు పరిచయం చేశారు.

డా. మిశ్రా చేసిన ప్రసంగంలో యీ రాష్ట్రంలోని హోమియో వైద్యులసంస్థ యేతీరును చూచిన వాటన్నిటిలోకి మిన్నగా నిర్వహించబడుతోందన్నారు కొన్నిరాష్ట్రాలలో యీ వైద్యవృత్తి నవలంబించినవారు తమపేర్లను రిజిస్టరు చేయించుకొనుటకు యేమంతగా శ్రమపడకుండానే పూర్తిచేసుకొంటున్నారు. మరికొన్నిచోట్ల వీరిసమిత్తం పరీక్షలు కూడా నిర్వహించటం జరుగుతున్నదని చెప్పి దేశమంతటా ఒకే పద్ధతిని అమలుపరుచుట అవసరమని ప్రభుత్వమే హోమియో వైద్యకళాశాలను స్థాపించి నెలకొల్పాలని ఆయన సలహా యిచ్చారు.

శాలివాహన శకము ఫాల్గుణ శు॥ సప్తమి
రా॥ 1-35 భరణి ప 12-23
తా॥ ప 1-3 మొ॥ 2-44 వరకు
(శాలివాహన శకము: 2-12-1882)
21-2-1961 మంగళవారము

"ఏపాపమేని తేనిది కాపురుషత నొకని మీఁదఁ గలిగించిన నప్పాపము సేసిన వాఁడగు బాపాలువ యనంగ విందు మార్యుల చేతన్."

— భారతము (శాంతి)

# గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

1961 ఫిబ్రవరి 21

మంగళ వారము

## పాకిస్తాన్ అధ్యక్షుని ప్రసంగము

పాకిస్తాన్ అధ్యక్షుడైన జనరల్ అయూబ్‌ఖాన్ డక్కాలో మాట్లాడుతూ చేసిన ప్రసంగము పాకిస్తాన్ అధినేతల మనస్తత్వమును వెల్లడి జేయుచున్నది. భారత దేశము పాకిస్తాన్‌పట్ల యెంత ఉదారముగా వ్యవహరించినప్పటికిని పాకిస్తాన్ ధోరణిలో స్నేహపూరితమైన మార్పు యెంతమాత్రము కనుపించుటలేదని మరొకమారు వెల్లడియైనది. గడచినపదమూడు సంవత్సరాలలో అనేకసందర్భాలయందు పాకిస్తాన్‌కు లాభదాయకముగా భారతప్రభుత్వము వ్యవహరించినది. కొన్ని నెలల క్రిందచేసికొనిన కాలువ నీటి ఒప్పందములో గూడ పాకిస్తాన్‌తో భారతదేశము మిక్కిలి ఉదారముగా వ్యవహరించినది. అయినప్పటికిని పాకిస్తాన్ మాత్రము తనకు కలుగు లాభమును పూర్తిగా స్వీకరించుచు, మరుక్షణముననే భారతదేశానికి నష్టదాయకముగాను, హానికరముగాను, తనవిధానాలను రూపొందించుకొనుచున్నది. పాకిస్తాన్‌కు చేసిన మేలు బూడిదలో పోసిన పన్నీరువలె వ్యర్థమగుచున్నదనియు, పాకిస్తాన్ నాయకుల వైఖరిలో యెంతమాత్రము సుహృద్భావము లేదనియు అనేక పర్యాయములు ఋజువైనది.

ఇందుకు సరిక్రొత్త నిదర్శనము వైనాతో సరిహద్దుల నిర్ధారణను గూర్చి పాకిస్తాన్ సాగించదలచిన రాయబారాలు. నిజానికి పాకిస్తాన్-చైనాల మధ్య సరిహద్దుల కలియక యెక్కడను జరుగుటలేదు. భారతదేశానికి హాని చేయవలెనను సంకల్పమే యిటీవలి వరకు పరస్పర సుహృద్భావము యెంతమాత్రములేని, ఈరెండుదేశాలు కొంతకాలము నుండి స్నేహముజేసికొనప్రయత్నించుటకు ముఖ్యకారణమని నిస్సందేహముగా చెప్పవచ్చును. అక్రమముగా స్వాధీనము గావించుకొనిన కాశ్మీర్ ప్రాంతము పలన పాకిస్తాన్‌కు చైనాతో సరిహద్దు సంబంధము కలుగుచున్నది. తరుణము మించిపోయిన దొరకజాలదని తలంచి యీ సరిహద్దుకు చైనా ఆమోదముద్ర వేయించుకొనుట పాకిస్తాన్ అభిప్రాయమని స్పష్టమగుచున్నది. ఈ సంఘటన దొంగలు దొంగలు ఊళ్లు పంచుకొనిన సామెతను జ్ఞప్తికి తెచ్చుచున్నది. చైనా పాకిస్తాన్‌లు రెండును మన సరిహద్దులమీద దురాక్రమణ గావించిన దేశాలు. ఈ దురాక్రమణలేయీ ఉభయుల సరిహద్దుల కలయికకు కారణమగుచున్న వి. ఒకరి దురాక్రమణను మరొకరు అంగీకరించుటయే యీ ఉభయ దేశాల మధ్య రాయబారాలకు ప్రధాన ప్రాతిపదికగా నున్నది భారతదేశము తన సరిహద్దుల విషయమై అప్రమత్తతతో, సావధానముగా గట్టిగావ్యవహరించి, యెటువంటి పరిస్థితి నైనను యెదుర్కొనుటకు సర్వదా సంసిద్ధమై యుండవలసి యున్నది.

పాకిస్తాన్ అధ్యక్షుడు జబల్‌పూర్ సంఘటనలను గూర్చి అనవసరమైన లధిక ప్రసంగము గావించి, భారతదేశములో అల్పసంఖ్యాకులకు రక్షణలేదని ఆరోపణ గావించియున్నాడు. ఇంతకన్న అబద్ధము మరొకటియుండజాలదు. అసత్య ఆరోపణలతో కాలక్షేపము జేయుట పాకిస్తాన్ అధినేతలకు అలవాటైపోయినది. ప్రపంచములోని అన్ని దేశాలకన్న భారతదేశములోనే అల్పసంఖ్యాకులకు అత్యధికమైన రక్షణలు, హక్కులు యీయబడి, అనుభవించుట జరుగుచున్నది. ప్రతి సంవత్సరము విదేశాలనుండి వచ్చు యాత్రికులు యీ సత్యమును స్వయముగా గమనించుచున్నారు. ఉన్నత పదవులలోను, శాసనసభలలోను, రాయబార కార్యాలయాలలోను, మంత్రివర్గాల యందును, అల్పసంఖ్యాకులకు బాధ్యతగల పదవులు యీయబడినవి. వారి భాషకు అధిక సంఖ్యాకుల భాషతో సమానస్థానము లభింపజేయబడినది. ఇందుకు నిదర్శనాలను యెన్నింటినైనను చూపించవచ్చును. ఈసత్యమును మరుగుపరచి, అబద్ధాలతోతప్పుల తడకలతోకూడిన ప్రసంగాలుచేసి ప్రపంచమును మోసగించి, భారతదేశానికి అపకీర్తి కలుగజేయవలెనని పాకిస్థాన్ అధినేతలవంటివారు గావించు కుట్రలు పన్నాగాలు సాగజాలవనియు, తుట్టతుదకు అవి విఫలము కాకతప్పదనియు వారు గ్రహించవలసి యుండును.

ప్రజాస్వామికమును అణచివేసి, సైనికబలముతో అధికార స్థానమును ఆక్రమించి, నిరంకుశ ప్రభుత్వమును చెలాయించుచు, ధర్మపన్నాలను పలుకు పాకిస్థాన్ అధినేతల ప్రసంగాలలోని అంతరార్థము ప్రపంచానికి బాగుగా తెలిసియే యున్నది. తన దేశములో ప్రాథమిక స్వత్వాలను అణచివేసి, ప్రజలకు ప్రాతినిధ్యము వహించుసంస్థలు తలయెత్తుటకు అవకాశము లేకుండజేసి, శాశ్వతముగా నియంతృత్వమును కొనసాగించుటకు జనరల్ అయూబ్‌ఖాన్ అనుసరించుచున్న విధానాలు ప్రపంచము చక్కగా గ్రహించినది. ఎల్లకాలము అందరిని అబద్ధాలతో మోసగించుట సాధ్యముకాదను సత్యమును పాకిస్తాన్ అధినేతలు కొంత ఆలస్యముగా నైనప్పటికిని గుర్తించక తప్పదు.

## రాయపూర్ జిల్లాలో 50 వేల దోపిడి

బొంబాయి, ఫిబ్ర 20

ఫిబ్రవరి10 అర్ధరాత్రి రాయపూర్‌లోని రాహూద్ గ్రామములో 12 మందిగల ఒకదొంగల ముఠా వ్యాపారస్తుని గృహములో జొరబడి రు 50 వేల విలువగల రొక్కము వెండిబంగారునగలు దోచుకొని పారిపోయారు

పోలీసు రాయపూర్, దుర్గు జిల్లా సరిహద్దు ప్రాంతములలో తగు కట్టుదిట్టములు చేసి, యిప్పటి వరకు ముగ్గురుఅనుమానితులనుఅరెస్టుచేసింది.

# తెనుగు మాతృభాష కాని వారే తెనుగు భాషను ఉద్ధరిస్తున్నారు

## గద్వాల కళాశాలవార్షికోత్సవాలలో శ్రీ దివాకర్లవారి ఉద్ఘాటన

గద్వాల, ఫిబ్ర 20

గద్వాల ఆర్ట్సు మరియు సైన్సు కళాశాల ప్రథమ వార్షికోత్సవాలు కళాశాల ఆవరణలో యీనెల 14వ తేదీ మంగళవారం సాయంత్రం జరిగినవి. ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు రీడర్ బ్రహ్మశ్రీ డా॥ దివాకర్ల వెంకటావధానిగారు ఉపన్యాసకులుగాఆహ్వానింపబడినారు. కళాశాల నిర్వాహకకమిటీ అధ్యక్షులు శ్రీ రాజా కృష్ణరాంభూపాల్‌గారి అధ్యక్షతలో యీఉత్సవాలు జరుప నిశ్చయింపబడియూ, కారణాంతరాలచేత రాజాగారు గద్వాలలోలేనందున కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సూర్యనారాయణగారి అధ్యక్షతలో ముగింపబడినవి. ఒకనాటి రాచనగళ్లలో నెలకొల్పబడిన యీకళాశాలఉత్సవాలకు మగవారికన్న ఆడవారూ బాలురే అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈఉత్సవాల సందర్భంలో యేర్పరచబడిన సాంస్కృతిక ప్రదర్శనలలో కళాశాలకు సంబంధించినవిద్యార్థులు పాత్రలు వహించడమేకాకుండా, స్థానికంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులచేతకూడ యిదేసందర్భంలోనాటికలు ప్రదర్శింపచేసి స్థానికంలోని యితర పాఠశాలలకూ, కళాశాలలకూ వుండే తారతమ్యాన్ని ప్రదర్శించడమే కాక కళాశాల అన్న పదాన్ని అన్వర్థంగావించినారు ఉత్సవనిర్వాహకులు. విద్యార్థినుల నాటికా ప్రదర్శనలు విజయమంతమగుటకుకూడ కళాశాల ఆచార్యబృందం ఉపాధ్యాయులకు చేదోడు వాదోడుగా చాలా సహకరించినారు.

కళాశాల విద్యార్థిసమితి కార్యదర్శి కె. ఉస్మాన్‌గని మరియు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సూర్యనారాయణగారలుతమనివేదికలలోగద్వాల కళాశాలకు శ్రీ రాజాకృష్ణరాంభూపాలుగారు కోటను దానం చేయడమేకాక పాతికవేల రొక్కం రూపాయలు విరాళము యివ్వడములోని ఔదార్యమూ, శ్రీ సత్యారెడ్డి, శ్రీ పాగ పుల్లారెడ్డిగారల కృషిని సమీక్షించి యిప్పటికే కాలేజి లెబరేటరీ వగైరాలకు దాదాపు 5,00 రూపాయల వరకు అయినదనియూ, వచ్చే సంవత్సరం బి.యే; బి.యస్.సి తరగతులు కూడ ఆరంభించుటకు కృషిజరుగుచున్నదనీ వివరించినారు. వివిధ ఆటలపోటీలు వగైరాలలో గెలుపొందిన వారలకు బహుమతులు యివ్వబడిన తర్వాత శ్రీ దివాకర్ల వేంకటావధానిగారు తెనుగు భాషనుగురించి మాట్లాడినారు.

శ్రీ అవధానిగారు తమప్రసంగంలో, "సాధారణంగా యేసంస్థలవార్షికోత్సవాలు జరిగినా వానికి మంత్రులో, నాయకులో లాంటివారిని ఆహ్వానించడం ఆచారము. కాని యీపూరు రాజరికాలు సమసిపోయినా కస్తూరికట్టినగుడ్డమాదిరి విద్వద్గర్భాల అన్న పేరు సార్థకపరచుకొని పండితునిగా పిలువబడుచున్న నన్ను ఆహ్వానించారు. కాని వాస్తవంలో నేను గొప్ప పండితుడను కాను.

మనదేశం తెనుగుదేశం. మనభాష తెనుగు. మనము తెనుగువారము. తెనుగుభాషయొక్క మృదుమధురత్వాలను కేవలం భారతదేశంలోని యితరభాషలవారే కాకుండా యితర ఖండాలవారు సైతమూ నెత్తినపెట్టి ఆరాధించి, గ్రమించి నేర్చుకున్నారు. అందుకే శ్రీకృష్ణదేవరాయలచేత, "దేశభాషలందు తెనుగులెస్స", అని కీర్తింపబడినది. అనేకభాషల మాధుర్యాన్ని ఆస్వాదించి యెరిగి ఆమాట అన్నాడు రాయలు. సమస్తభాషలకు సంస్కృతం తల్లిఅయితే తెనుగు కూతురువంటిదన్నాడు శ్రీనాథుడు. తెనుగువారు మాతెనుగు లెస్స అని మాటలతో ఆనడమేకాని క్రియారూపంలో గట్టిగా పాండితీ వైదగ్ధ్యం తెనుగులో ఆర్జించినవారు యెంతమంది వున్నారు.

ఇంగ్లీషువారు దీనిని ఇటాలియన్ ఆఫ్ దిఈస్టు అని ప్రస్తుతించారు. అనగా ఇటలీభాషకూడ తెనుగువలెనే అజంతభాష. శ్రవణ మనోహరంగా వుంటుంది. ప్రపంచంలోని యేభాషపదాలనైనా తెనుగులో అజంతాలు చేసుకుని కలుపుకోవచ్చును. రోడ్, లైట్ మొదలగు హలంతాలను తెనుగులో రోడ్డు, లైటు, అని అజంతములుచేసి వుపయోగించుకుంటున్నాము అది జీవద్భాష సహజలక్షణము. నన్నయనాటి తెనుగుకూ యీనాటి మన తెనుగుకూ యెంతోమార్పు వచ్చింది. అది జీవద్భాష లక్షణము. జీవనది మాదిరి జీవద్భాషలూ ప్రవహిస్తుంటవి.

తెనుగుభాషకు అక్షరముల దారిద్ర్యం లేదు. పుష్కలముగా వర్ణసమామ్నాయ మున్నందున దానికాసౌలభ్యము కలిగినది.

స్వచ్ఛమైన తెనుగువాడైన త్యాగరాజు అచ్చం తెనుగులో రచించిన కృతులను అరవవారు నెత్తినపెట్టుకొని ఆరాధిస్తున్నారు. అరవవాళ్ళకు భిక్షపెట్టినది త్యాగరాజు కృతులే. అరవవాడు అయినప్పటికీ అప్పయ్య దీక్షితులు "ఆంధ్రత్వం ఆంధ్రభాషాచ నాల్పస్య తపసః ఫలం!" అని వాకొన్నాడు. ఖండాంతరాలవారు తెనుగువారిని పిలిపించి పోషించి తెనుగుభాషలో వైశిష్ట్యాన్ని గ్రహిస్తుంటే తెనుగువారు తెనుగులో మాట్లాడడానికే జంకుపడే స్థాయికిదిగజారడం మంచిదికాదు. అది దేశప్రగతికి భద్రతకూ చిహ్నం కాజాలదు," అన్నారు.

తర్వాత విద్యార్థుల డబుల్ ప్లాన్; కుంభకోణం, అడ్డంతిరిగింది," అనే నాటికలూ, బాలికల ఉన్నతపాఠశాల విద్యార్థినుల "అల్లుడు రాక పోతే", అనే నాటికా ప్రదర్శింపబడినవి.

(మా. వి.)

## కసాయ్‌కి పంపబడిన నిర్బంధితుల గతి

యేమైనదో తెలియదని సమితి నివేదికలో వెల్లడి

న్యూయార్కు, ఫిబ్ర 20

వియోఫోల్డు విల్లే అధికారులు పెక్కుమంది రాజకీయఖైదీలను నిర్బంధించి దక్షిణ కసాయ్ రాష్ట్రానికి పంపారని, అచటవారి కెట్టిగతి పట్టిందో తెలియదని, నిన్న ఇచట ప్రచురింపబడిన నివేదికలో ఉంది.

కాంగో యందలి సమితి ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వర్ దయాళ్ దాగ్ హామర్ షెల్డునకు యీవిషయం తెలియజేస్తూ కాంగోలో ప్రాథమిక హక్కులకే భంగం కలిగిస్తూ భయాందోళనలు కలుగ జేయబడినవని కూడ వ్రాశారట.

దక్షిణ కసాయ్ రాజధాని బాల్వాంగాలోకి నిర్బంధితులను తేరవేయుటతోనే చంపబడినట్లుకూడ గుసగుస లున్నట్లు శ్రీ దయాళ్ తెలిపారు. కటియంబేల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఫినాంట్‌ను ఎపుడు చంపారో కూడ తెలియదని, కాంగో ప్రథమ ప్రభుత్వ రాష్ట్రీయ కార్యదర్శులుబాలా ఫిబ్రవరి 14 న చంపబడినాడని, వారితో యితరులనేకులు కూడ చంపబడినారని కాంగోలో పలువురు భావిస్తున్నారని శ్రీ దయాళ్ తెలిపారు.

## నగరంలో లుముంబా అనుకూల ప్రదర్శకులపై లాఠీచార్జి

అన్యాయమని కమ్యూనిస్టుల తీర్మానం

హైద్రాబాద్, ఫిబ్ర 21

లుముంబా హత్యకు నిరసన తెలుపుతూ మొన్న యిక్కడ అమెరికా సమాచార శాఖ గ్రంథాలయం ఎదురుగా నినాదాలుచేసినవారిపై పోలీసు సిబ్బంది లాఠీ చార్జీ జరిపినందుకు పట్టణ కమ్యూనిస్టు పార్టీ నిన్న సమావేశమై తన అసంతృప్తిని ప్రకటిస్తూ లాఠీచార్జీచేసిన ఉద్యోగులపై చర్యతీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. సమావేశంలో డా॥ గౌర్, విధాన పరిషత్ ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ కొల్లా వెంకయ్య, శ్రీ కె. ఎల్. మహేంద్ర ప్రభృతులు చేసిన ప్రసంగాలలో లుముంబా హత్యకు ప్రపంచమంతా సంతాపాన్ని వెల్లడిస్తూవుండగా యీ సందర్భంలో యిక్కడ జరిపిన ఊరేగింపులో పాల్గొన్న వారిని లాఠీ చార్జీకి గురిచేయటం తటస్థించిందని, దేనిలోను సంబంధంలేని బాటసారులు కూడ దీనివల్ల నిష్కారణబాధ పడటం జరిగిందని యింత అకస్మాత్తుగా దీని కొడిగట్టిన సిబ్బందిపై విచారణ జరిపి చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

## గ్వాలియర్‌లో తాన్‌సేన్ స్మారక ఉత్సవాలు

న్యూఢిల్లీ, ఫిబ్ర 21

1956లో ప్రారంభమైన తాన్‌సేన్ స్మారక ఉత్సవాలు ఈ సంవత్సరము గ్వాలియర్‌లో ఫిబ్రవరి 24 నుండి 8 రోజులవరకుజరుగును, ప్రతి సంవత్సరం గొప్ప గొప్ప హిందుస్థానీ శాస్త్రీయ సంగీత నిపుణులు తాన్‌సేన్ సమాధి కడ తమ శ్రద్ధాంజలి నర్పిస్తారు. ఈ ఉత్సవాలు జాతీయ ఉత్సవాలస్థాయిని అందుకొనిన వనుటలో సందేహం లేదు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ కె. ఎన్. ఖట్జూ ఈ ఉత్సవములను ప్రారంభించెదరు. ఈ ఉత్సవ సంఘాధ్యక్షుడు కేంద్ర సమాచారశాఖ మంత్రి డా॥ బి. వి. కేస్కార్ కూడా ఇందు పాల్గొందురు.

## స్వంత సమస్యలపై గీతపారిశ్రామికుల తీర్మానం

హైద్రాబాద్, ఫిబ్ర 20

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆసక్తితో హైద్రాబాద్ ప్రాంతంలో మద్యనిషేధ చట్టం అమలుపర్చనున్నందున సంతోషంతోపాటు యీ వృత్తిమీద ఆధారపడి జీవిస్తున్న 10 లక్షలమంది భవిష్యత్తు యేమిటన్న ప్రశ్నకూడ ఉత్పన్నమైనదని చట్టం అమలుపరచేముందే వీరి విషయం పరిశీలించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ లాలాపేట గీత పారిశ్రామికులు నిన్న సమావేశమై ఒక తీర్మానంచేశారు, సమావేశానికి శ్రీ పి. వి. కుమరయ్య అధ్యక్షత వహించారు. శ్రీ కుమరయ్య చేసిన ప్రసంగంలో మద్యనిషేధ చట్టం అమలులో వున్న ప్రాంతంలో యెదురవుతున్న సమస్యలను సమీక్షించి చట్టం అమలు జరుగనున్న యీ ప్రాంతంలో ఆచిక్కులు యేర్పడకుండా ప్రభుత్వం జాగ్రత్త పడాలన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

రాష్ట్రంలో మద్యనిషేధ చట్టం అమలు పరచినాడు మొత్తం 30 లక్షల మంది గీత కార్మికులు నిరుద్యోగ సమస్యకు గురికాక తప్పదని ఆయన పరిస్థితులను వివరించారు.

## లుముంబా హత్య ఒక మాసంక్రితమే జరిగింది

ఘానా అధ్యక్షుని వెల్లడి

అక్రా, ఫిబ్ర 20

పాట్రిస్ లుముంబా ఒక బెల్జియన్ అధికారిచే మాసంక్రితమే చంపబడినట్లు తనకు సమాచార మందిందని ఘానా అధ్యక్షులు క్వామినూక్రూమా, నిన్న ప్రార్థన సమయంలో తెలిపారు.

లుముంబాను కాల్చిచంపుటకు ఒక ఆఫ్రికా సైనికుడు నిరాకరించాడని కాల్చిచంపుటకు కొద్ది నిమిషాలముందే తనకు సమాచార మందిందని జనవరి 18 న కటాంగా జైలు నుండి లుముంబాను అతని యిద్దరు అనుయాయులను బయటికి తెచ్చి భగవంతుని ప్రార్థించుకొమ్మని చెప్పారని మొన్న రాత్రి ఒక బహిరంగ సమావేశంలో మాట్లాడుచు అధ్యక్షులు తెలియజేశారు.

లుముంబా అతని అనుయాయులు ప్రార్థనకై మోకాళ్ళపై కూర్చోగానే బెల్జియన్ అధికారి ఒకరు వారిని కాల్చుటకు ఆఫ్రికాసైనికున కుత్తర్వు చేశాడట అతడు లుముంబా అనుయాయులను మాత్రము కాల్చి అతనిని కాల్చి లేక పోగా బెల్జియన్ అధికారే తన రివాల్వర్‌ను తీసి లుముంబాను కాల్చిచంపాడని డా॥ న్రూమా అన్నారు. లుముంబా మరణోదంతమును డా॥ న్రూమా వివరించు సమయాన అతని ప్రక్కనే రష్యా అధ్యక్షులు బ్రెజినెవ్ ఆసీనులై యున్నారు. తనకు యీ సమాచారము వచ్చిన ఆధారాన్ని డా॥ న్రూమా తెలుపలేదు.

## ఇండో అమెరికన్ స్టాంపుల ప్రదర్శన

మద్రాస్, ఫిబ్రవరి 20

దక్షిణ భారత హైలేబెలిస్టుల సంఘం ఆధ్వర్యాన అమెరికా సమాచార గ్రంథాలయంలో జరుగుతున్న ఇండో-అమెరికన్ స్టాంపు ప్రదర్శనంలో పాల్గొన్నవారికి రేపు సాయంత్రము రిగల 80 నిమిషాలకు బహుమానాలను పంచిపెడతారు. మద్రాసు అమెరికా సమాచార గ్రంథాలయం డైరెక్టర్ మిస్. సిసిలియా ఎఫ్. జాన్సన్ బహుమానాలను ఇస్తుంది. మద్రాసు పోస్టు-మాస్టర్ జనరల్ శ్రీ ఎల్. కె. నారాయణస్వామి ఆ ఉత్సవానికి అధ్యక్షత వహిస్తారు.

ప్రస్తుతం మద్రాసు సందర్శిస్తున్న అమెరికా నాయకారి ఆ ప్రదర్శన తిలకించి ఎంతో శ్లాఘించి, విజిటర్సు పుస్తకంలో సంతకం చేశారు.

భారత కమ్యూనికేషన్ల మంత్రి డా॥ శ్రీ పి. సుబ్బరాయన్ గత నెల 28వ తేదీన అమెరికా సమాచార కార్యాలయంలో ప్రారంభోత్సవం చేసిన ఆ ఇండో-అమెరికన్ స్టాంపు ప్రదర్శనలో ముఖ్యంగా భారత-అమెరికా దేశాలకు సంబంధించిన సుమారు 15 000 పోస్టేజి స్టాంపులున్నవి. రేపటితో అంతమయ్యే ఆ ప్రదర్శన కాలంలో గ్రంథాలయం నుంచి వెళ్ళే కవర్లపై "ఇండో-అమెరికన్ స్టాంపు ప్రదర్శన" అనే ముద్రను తపాలాశాఖ వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

అమెరికా ప్రభుత్వం "స్వాతంత్ర్య వీరులు" శీర్షికను మహాత్మా గాంధీ గౌరవార్థం 1961 జనవరి 28వ తేదిన రెండు స్టాంపులను విడుదల చేసిన తర్వాత ఈ ప్రదర్శనం ప్రారంభమయింది.

## జనాభా లెక్కల సేకరణ సిబ్బందిపాట్లు

నివారణకు పండిత నరేంద్రజీ విజ్ఞప్తి

హైద్రాబాదు, ఫిబ్రవరి 20

మధ్యదక్షిణ ప్రాంతానికి చెందిన అధ్యక్షప్రతినిధిసభ కార్యదర్శి పండిత నరేంద్రజీ మొన్న చేసిన ప్రకటనలో యిలా పేర్కొన్నారు.

నగరంలో ఉర్దూ తెలిసిన వ్యక్తులు జనాభా లెక్కల సేకరణ సిబ్బందిని యిబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలుస్తున్నది. వివరాల జాబితాలో భాష నిమిత్తం కేటాయించిన స్థలంలో ఉర్దూ పేర్కొనవలసిందని యీ అభిమానులు సిబ్బందికి చెబుతున్నట్లు వార్తలు వస్తున్నవి.

వివరాల సేకరణకు పౌరులవద్దకు వచ్చే యీ తరగతికి చెందిన ఉద్యోగులను ఒత్తిడి చేసేహక్కు అధికారము యెవరికీలేదని అందరూ గుర్తించటం అవసరము.

ఈ విషయంలో ఇక ముందిలాంటి ఆటంకాలు యేర్పడకుండా వెంటనే చర్యతీసుకోవలసిందని ప్రభుత్వాధికార్లను కోరుతున్నాను.

## లావోస్ శాంతిని కాంక్షించు తటస్థరాజ్యం

సవాంగ్ రాజు ప్రకటన

వియంటయేన్, ఫిబ్ర 20

లావోస్ ఎవరికీభయహేతువు కాని తటస్థరాజ్యమని, కేవలం శాంతినే కాంక్షిస్తున్నదని ప్రపంచమునకు తెలియబరచాలని సవాంగ్ వధానా రాజు నిన్న అన్నారు. లావోస్ విదేశీ జోక్యమునకు గురికాకుండా ప్రపంచమంతా ఆదుకొనుటకు, అలా జరిగినచో లావోస్ స్వాతంత్ర్యం, తటస్థత్వం, ప్రపంచ శాంతి కూడ పరిరక్షింపబడగలవని ఆయన ఇచట ఒక సమావేశంలో మాట్లాడుతూచెప్పారు. లావోస్ నందలి విషమ పరిస్థితులను అంతమొందించుటకు సహకరించ వలసినదిగా పొరుగు తటస్థ రాజ్యాలను తన ప్రభుత్వం కోరగలదని సవాంగ్ రాజు తెలిపారు. శాంతిని పరిరక్షించుటే ఉద్దేశముగా గల అంతర్జాతీయ సమితిలో లావోస్ సభ్యత్వం కలిగియుండని లావోస్ ప్రజలు మరవరాదని, సమితి లావోస్ యుద్ధములో చిక్కుకొనకుండుటకు ప్రయత్నించుచున్నదని, లావోస్ ప్రజలందరు తమ దేశరక్షణకు సుసంఘటితంగా యుండాలని రాజు అన్నారు.

## అనాథ శిశుపోషణాలయం

నిర్వహణ సంఘం యేర్పాటు

(మా.వి)

నిజామాబాద్, ఫిబ్ర 20

నిజామాబాదు గోశాలలో పుర ప్రముఖులు సమావేశమై అనాథ శిశుపోషణాలయం నెలకొల్పేందుకు నిశ్చయించి దాని నిర్వహణకు యీ దిగువవారితో కార్యవర్గ మేర్పడింది.

అధ్యక్షులు: శ్రీ చౌటుపల్లి హన్మంతరెడ్డి (జిల్లాపరిషత్తు అధ్యక్షులు). ఉపాధ్యక్షులు: శ్రీ ఎ. కిషన్‌దాసు (పురపాలక సంఘ అధ్యక్షులు) శ్రీ మనసరాం గుప్త ప్రభృతులు, ప్రధాన కార్యదర్శి: డా॥ ఎకబాల్ సింగ్ శర్మ, ఉప కార్యదర్శులు: శ్రీ విఠల్‌దాసు, పార్సిరాములు గుప్త, కోశాధికారి: శ్రీ ముక్క చంద్రశేఖర్ గుప్త, గార్లు, శ్రీ యస్. ఆర్. మల్లయ్య, శ్రీ గుండచారి, శ్రీ మురళీధర్ శర్మ, శ్రీ మురళీధర్ కాండ్లికరు ఇంకా మరో ఐదుగురు కార్యవర్గ సభ్యులుగా యెన్నికైనారు.

## అమెరికాలో భారతీయ నర్తకుడు నలనాజన్ నృత్య ప్రదర్శనం

ట్రిబ్యూన్ ప్రశంస

న్యూయార్క్, ఫిబ్రవరి 20

భారతదేశంలో అయిదేళ్ళ పాటు వివిధ నాట్యాలు అభ్యసించిన అమెరికన్ యువకుడు నలనాజన్ బృంద తొలి నృత్యప్రదర్శనాన్ని న్యూయార్క్ హెరాల్డు ట్రిబ్యూన్ పత్రిక ఎంతో గొప్పగా పొగడినది.

"వివిధ నాట్య భంగిమల్లో ఆయన ప్రదర్శించిన

నేడే చూడండి!
రాజ్యం పిక్చర్సు:
దాసి
(కొత్తబాపి)
తా: ఎన్.టి. రామారావు, లక్ష్మీ రాజ్యం, ఎస్.వి.రంగారావు, రేలంగి, శివరావు, సూర్యకాంతం.
మినర్వా -సికింద్రాబాదు.
ఆటలు: 6-0 , 9-30 గం॥
—ఉదయశ్రీ విడుదల.
(Nima)

నేటినుండి ఫిబ్రవరి 23 వరకు
ప్రతిరోజు
సా॥ 2-30 గంటలకు
ప్రత్యేక మ్యాటినీలు:-
సావిత్రి
తా॥ నాగేశ్వరరావు, రేలంగి, వరలక్ష్మి, సూర్యకాంతం.
కమల్
చార్ మినార్,
హైద్రాబాద్.
(Nima)

నేడే చూడండి!
ఎ. వి. ఎమ్స్
బింద్యా
ప్రభాత్
హైద్రాబాద్
3 ఆటలు: 2-45, 6-15, 9-30.
అలంకార్
సికింద్రాబాద్
2 ఆటలు: 6-15, 9-30 గం॥
—కర్నాటక్ ఫిలిమ్స్ విడుదల.
[Bahar.]

12వ సంయుక్త వారము!
ఎన్. ఎ. టి. వారి
సీతారామ కళ్యాణమ్
(తెలుగు)
కమల్ రాజేశ్వర్
హైద్రాబాద్ సికింద్రాబాద్
2 ఆటలు: 5-45, 9-30.
మరియు
రాజరాజేశ్వరి- వరంగల్
సుందర్ - ఖమ్మం
అశోక్ - నిజామాబాద్
ఈస్టుఇండియా విడుదల.
(Trupti)

1961 ఫిబ్రవరి 23 గురువారము నుండి
ప్రపంచంలో ప్రఖ్యాత గౌరవము పొందిన ప్రదర్శనము:
52 ఉత్తమ చిత్రపు బహుమతుల బడసిన బృహత్చిత్రరాజము:
MICHEL TODD'S
AROUND THE WORLD IN 80 DAYS [tecni Color]
(ఎరౌండ్ ది వర్ల్డ్ ఇన్ 80 డేస్) (టెక్నికలర్)
ప్రవేశరుసుము: రు. 3-5 , 3-0, 1-80, 0-90 న. పై.
ఉన్నతతరగతులకు అడ్వాన్సుబుకింగ్,
ప్రతిరోజు 2 ఆటలు: 6-15 మరియు 9-30.
ఆదివారము, సెలవురోజులలో 2-15 గం॥ మ్యాట్నీ.
ఫ్లాజా -సికింద్రాబాదు. ఫోన్: 6555.
(Screen)

11వ సంయుక్త వారము
అన్నపూర్ణా వారి

వెలుగునీడలు
దీపక్-హైద్రాబాద్.
ఆటలు: 6-00, 9-30 గం॥
మరియు సెలెక్ట్-బొల్లారం.
—నవయుగ రిలీజ్.
(Nima)

## కాంగోలో సమితి కఠిన చర్యలు తీసికోవాలి

శ్రీ కృష్ణమీనన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్ర 20

కాంగో ప్రజాసత్తాక రాజ్యమును అంతర్విప్లవమునుండి కాపాడుటకు, విదేశీకుట్రకు, మిత్ర రాజ్యసమితి కఠినచర్యలు తీసికోవాలని, భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్ననిచట ఆఫ్రికా అత్యవసర పరిస్థితులపై ఏర్పాటు చేయబడిన సదస్సులోమాట్లాడుచు సమితికి విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతము సమితికున్న అధికారాలతో కాంగోలో శాంతిని నెలకొల్పుటకు సమితిచర్యలు తీసికోవచ్చు. కాంగోవిషయంలోసమితివిఫలమైనచో సమితి ఉనికికే భంగం కలుగగలదని శ్రీ మీనన్ అన్నారు.

కాంగో పరిస్థితులను చక్కబరచుటకు విదేశీయులనందరిని ముఖ్యంగా బెల్జియన్ సైనికులను అచటనుండి వెడలనడవాలి. అంతర్జాతీయ సమితి కాంగో ఐక్యమత్యమును పరిరక్షిస్తూ శాంతిభద్రతలను కాపాడాలనికూడ శ్రీ మీనన్ సూచించారు.

## డా॥ వి ఎస్.కృష్ణామృతికి సంతాప ప్రకటన

విజయవాడ, ఫిబ్ర 20

ఆంధ్ర మేధావి శ్రీ వి.ఎస్.కృష్ణాగారి ఆకస్మిక అస్తమయానికి, గాఢ సంతాపం వెలిబుచ్చుతూ శ్రీ పి. శ్రీరామమూర్తి (ఎం.ఎల్.సి.) చేసిన ప్రకటనలో ఇలా వున్నది:

శ్రీ వి.ఎస్.కృష్ణాగారి నిర్యాణం ఆంధ్రులను విచారంలో ముంచినది. ఉన్నత విద్యార్జనకై విదేశాలకేగిన మొదటిరకం ఆంధ్ర రైతుకుటుంబాలకు చెందిన కొద్దిమందిలో వీరొకరు. స్వదేశాగమనంతర్వాత వీరు చేసిన విద్యాసేవ కొనియాడదగినది.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వీరు ఆర్థిక ఆచార్యులుగా వున్నప్పుడచట విద్యనభ్యసించే భాగ్యం నాకుకల్గింది విశ్వవిద్యాలయ పరిపాలనలో వీరికి గల అనుభవాన్ని పురస్కరించుకొని యు.జి.సి.కి. అధ్యక్షులుగా నియమించుట ద్వారా భారతప్రభుత్వం వీరి వ్యక్తిగత ప్రతిభను గుర్తించుటతో పాటు ఆంధ్ర మేధావులనే గౌరవించినట్లుఅయినది. ఈ పదవి ద్వారా భారత విశ్వవిద్యాలయ విద్యాభివృద్ధికి సేవజేయుటకు వీరికి లభించిన అవకాశం పూర్తిగా వినియోగించుకొనక ముందే వీరు మరణించడం విచారకరం. వీరికుటుంబానికి మా సానుభూతిని అందజేస్తున్నాను.

## లుముంబా దినసంగా ఫిబ్రవరి 26

దేశవ్యాప్తంగా జరపాలని

శ్రీమతి ఆసఫాలి విజ్ఞప్తి

ఢిల్లీ ఫిబ్ర 20

ఫిబ్రవరి 26ను లుముంబాదినసంగా జరపాలని, కాంగో బాధితులకు పంపుటకు మందులు విరాళాలు సేకరించాలని ఢిల్లీ మాజీ మేయర్ శ్రీమతి అరుణా ఆసఫాలి నిన్న ప్రజలకోర విజ్ఞప్తి చేసింది.

కాంగ్రెసు, కమ్యూనిస్టు, ప్రజా సోషలిస్టు పార్టీలు ఏర్పాటు చేసిన లుముంబా సంతాపసభలో ప్రసంగిస్తూ శ్రీమతి ఆసఫాలి పై విజ్ఞప్తి చేసింది. ఆయుధాలు తప్ప ఇతర అన్ని వస్తువులు మనము కాంగో ప్రజలకు పంపవచ్చని వైద్యులను, నర్సులను, మందులను మనము పంపి వారికి సహాయపడాలని ఆమె కోరింది.

## ఆకాశవాణి

### హైద్రాబాదు-ఎ

బుధవారం, ఫిబ్రవరి 22

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 పి. ఎస్. లక్ష్మి : వయొలిన్, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ : 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళా సమాజం, 1-30 లయ విన్యాసం, 1.50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీతం, 2-10 ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 2.50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 ఉన్నత పాఠశాలలకు, 4-15 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము (ఉర్దూ). 7-00 తె-వా, 7-15 పుస్తక సమీక్ష, 7-30 వార్తావాహిని, 7-40 విరామ సంగీతం, 7-45 తృతీయ ప్రణాళిక-ఆర్థిక అభివృద్ధి, 8-00 ఆంధ్ర శ్రీ నాటిక, 8-30 ఆంధ్రప్రదేశ్‌లో చేపల పరిశ్రమ : ప్రసంగం, 8-45 ఎస్. ఎస్. బాలముకుంద్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 జాతీయ పథకము, ప్రసంగం (ఢిల్లీ నుండి రిలే). 9-50 యుగళ్‌గాన్, 10-00 ఎస్.ఎస్.బాలముకుంద్, 11-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

### హాయిద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

80.86మీ (9720 కిలోసై)

మ॥12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతం : 2-30 పి. ఎస్. లక్ష్మి వయొలిన్, 2-50 ప్రసార సమాప్తి.

3-45 హైదరాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 సంగీత నాటక గీతాలు. 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

### విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40భక్తి రంజని, (హైదరాబాదు నుండి రిలే), 7-00 తె- వా, 7-15 హైదరాబాదు ఎ వలె 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం- వా, 8-15 హిం- వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండిరిలే), 1.30 చావలి కృష్ణమూర్తి, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-30 లలిత సంగీతం, 3-45ఉన్నత పాఠశాలలకు (హైద్రాబాదు నుండి రిలే), 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6.15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము.7-30రేడియో వార్తావాహిని, 7-40 లలిత సంగీతం : 8-00 ఆంధ్రశ్రీ నాటిక (హైదరాబాద్ నుండి రిలే), 8-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందము, 8-55 సన్నిహిత సంగీత సంప్రదాయాలు, 9-00 ఆం-వా. 9-15 లలిత సంగీతం : జోస్యుల శ్రీరామమూర్తి, 9-30 జాతీయ పథకము, ప్రసంగం, (ఢిల్లీ నుండి రిలే), 9-50 చావలి కృష్ణమూర్తి, 10-0 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

## పాతపాశెం పంచాయతీ కమిటీ

గద్వాల, ఫిబ్రవరి 20

గద్వాల తాలూకాలోని పాతపాశెం గ్రామ పంచాయతీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరిగెను. ఇందు శ్రీ హనుమంతు, శ్రీ కశాలు సాహెబ్, శ్రీ నర్సన్న హరిజన్ పోటీలేకుండానే గెలిచారు. తక్కిన మూడు స్థానాలకు క్రింద వివరింపబడిన ప్రకారము ఉభయపార్టీ అభ్యర్థులకు పోటీ జరిగి శ్రీ తిరుమలరెడ్డి. శ్రీ ఎస్. బస్సయ్య, శ్రీపరంధాములు ఎన్నికయ్యారు.

## సరసమైన ధరలకు ఎరువుల సరఫరా ఏర్పాట్లు

వరంగల్‌లో రాష్ట్ర వ్యవసాయ మంత్రి ప్రకటన

వరంగల్, ఫిబ్ర 19

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నిన్న ఉదయం యిక్కడ మార్కెట్ యార్డులో నిర్మించబడ్డ రైతుల షెడ్‌కు ప్రారంభోత్సవం చేశారు.

ఈ షెడ్ నిర్మించడానికి 34 వేల రూపాయలు వెచ్చించటం జరిగిందని అంచనా వేయబడుచున్నది.

ఈ కార్యక్రమానికి ముందు మంత్రి శ్రీ రామచంద్రారెడ్డికి మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీ మృత్యుంజయ లింగం స్వాగతం చెప్పిన తర్వాత స్థానిక వాణిజ్య మండలికి చెందిన వివిధ శాఖల తరపున ఆయనకు పూలమాలలు వేసి స్వాగత పత్రాలు సమర్పించబడ్డాయి.

వ్యవసాయ మంత్రి యీ సందర్భములో చేసిన ప్రసంగంలో యీ మార్కెట్ ఆవరణలో రైతులకు యింకా యెక్కువ వసతులను కల్పించవలసి వుంటుందని, రాష్ట్రములో యిది రెండవ స్థానం ఆక్రమించిందని, మొదటి స్థానం హైదరాబాదు మార్కెట్‌దని పేర్కొన్నారు. సెలెక్టు కమిటీ త్వరలో సమావేశమై వీటిలో పని చేసే కూలీలకు సంబంధించిన వేతనాలను గురించి నిర్ణయాలను చేస్తూ, వీరి పిల్లల చదువు సంధ్యల విషయంలో అవకాశాలు కల్పించే విషయాన్ని పరిశీలిస్తుందని, డ్రాప్పులిల్లు వచ్చే జూన్ సమావేశంలో రాష్ట్ర శాసన సభలో ఆమోదించబడగలదని ఆయన వెల్లడించారు.

జంషెడ్పూర్, భిలాయ్, దుర్గాపూర్‌లలో యేర్పాటు చేసిన మాదిరి భారీ పరిశ్రమలు నెలకొల్పి, వాని ద్వారా రైతులకు కావలసిన సామగ్రిని ఉత్పత్తి చేసి వీటిని దిగుమతి చేసుకోవలసిన పరిస్థితిని తొలగించుకోవచ్చునని పేర్కొంటూ, ఎరువులు సరసమైన ధరలకు రైతులకు సరఫరా చేసేటందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వఅధికారిని సింద్రీ, తాతా సంస్థలులాంటి చోట్లకుపంపే ఆలోచన కలదని వ్యవసాయ మంత్రి అన్నారు.

మార్కెట్ సంస్థ తరపున సూపరింటెండెంట్ శ్రీ చక్రపాణి వందన సమర్పణ చేశారు.

## అరకులోయ సహకార విక్రయ సంస్థ

హైద్రాబాదు, ఫిబ్ర 20

అరకులోయ ఏజన్సీ సహకార విక్రయ సంస్థ కేంద్ర పథకము క్రింద ప్రారంభింపబడినది. ఈసంస్థ రు.10,000 ఖర్చుతో అరకులో ఒక గోదాం, విక్రయ డిపోను నిర్మించింది. యీ భవనాల నిర్మాణమునకు కొండ తెగల వారు స్థలమును విరాళంగా ఇచ్చారు. సహకార సంస్థ పజ్జాన రెండు విక్రయ కేంద్రాలు నిర్వహింపబడు చున్నవి. అందొకటి అరకులోను రెండవది అరకు వాలనీలోను యున్నవి

సభ్యుల కవసరమగు గృహావసరాలు, వ్యవసాయ పారిశ్రామిక పరికరాలు సరఫరా చేయుట, సభ్యులు వ్యవసాయ పారిశ్రామికంగా ఉత్పత్తి చేసిన వస్తువుల విక్రయ సౌకర్యం కలిగించుట, సభ్యులకు ఋణములిచ్చుట యీ సంస్థ ప్రధానాశయాలు సంస్థకు పెట్టుబడి రీత్యా, సబ్సిడి రూపంలోను ప్రభుత్వం ఆర్థికముగా సహాయపడుచున్నది. 1961 జనవరి 1న యీ సహకార సంఘం రు. 5884 మూలధనముతో 1315గురు సభ్యులను కలిగి యుండింది.

## బంకర్ సతికి అమెరికన్ మహిళల క్లబ్బు తేనీటి విందు

మద్రాసు, ఫిబ్ర 20

ప్రస్తుతం మద్రాసులో ఉన్న అమెరికా రాయబారి ఎల్సువర్తు బంకర్‌తో కూడా వచ్చిన శ్రీమతి బంకర్ గౌరవార్థం నగరంలోని అమెరికన్ మహిళల క్లబ్బువారు నిన్న తేనీటి విందుచేశారు.

క్లబ్బు సభ్యురాండ్రు గాక మరి నూరుమందికి పైగా అతిథులు ఈ విందుకు వచ్చారు. శ్రీమతి బంకర్ తేనీరు వడ్డన చేశారు.

క్లబ్బు అధ్యక్షురాలు శ్రీమతి లైట్‌మన్ శ్రీమతి బంకర్‌కి స్వాగతం చెప్పారు. ఈ క్లబ్బు వారు ఈ యేడు చేసిన తొలి తేనీటి విందు ఇదే శ్రీమతి బంకర్ భారతదేశంలో గడిపిన ఈ వాల్గు సంవత్సరాలలోను ప్రతి ఒక్కరికి ప్రీతిపాత్రురాలైనారని ఆమె ప్రశంసించింది ఈక్లబ్బు నిన్ననే వేలంటయిన్ దినోత్సవం జరుపుకొంటున్నట్లు ఆమె చెప్పారు. ఈ ఉత్సవం తన నాల్గేళ్ల భారతదేశ నివాసం ముగుస్తున్న ఈ సమయంలో రావటం వల్ల ఇదితనకు చిరస్మరణీయంగా ఉంటుందని శ్రీమతి బంకర్ సతి నిర్వచించారు.

## పబ్లిక్ గార్డెన్సులో కృష్ణలీల నృత్యనాటకం

ఈనెల 21న భరతనాట్య సంఘంచే

హైద్రాబాద్, ఫిబ్ర 20

హైద్రాబాద్ పబ్లిక్ గార్డెన్సులో యీ నెల 21న భరతనాట్య సంఘం కృష్ణలీల నృత్య ప్రదర్శనం యివ్వనున్నది.

ఉత్తరప్రదేశ్, మద్రాసులలోను, బెంగుళూరులో ప్రదర్శనాలిచ్చిన అంతర్జాతీయ థియేటర్ ఇన్‌స్టిట్యూట్‌కు అనుబంధం చేయబడ్డ భరతనాట్య సంఘం (భారత థియేటర్ కేంద్రం) మిగిలిన వాటితోపాటు ప్రదర్శనాలలో ప్రముఖ స్థానాన్ని పొందకలిగింది.

(శ్రీ కమల ఎన్. లాల్ దర్శకత్వముతో ఉత్సాహవంతులయిన పిన్నలకు నాట్యప్రదర్శనలలో శిక్షణఇచ్చేందుకు యీ కేంద్రం నెలకొల్ప బడింది. "కృష్ణలీల" నాట్య ప్రదర్శనలో శిక్షణ యిచ్చేందుకు కృషి జరిగింది. ఇది ప్రత్యేకతగన్న నృత్య ప్రదర్శనయనే భావించ బడుచున్నది.

భగవద్గీత 10వ అధ్యాయానికి చెందిన ఘట్టం, 12వ శతాబ్దంలోని గీతగోవింద కావ్యకథ యీ ప్రదర్శనలో వున్నది

ఈ ప్రదర్శనకథ తేలికగా అర్థం కావడానికి దర్శకుడు మార్గాలుఅనుసరించారు. కృష్ణజీవితం మూడు దశలుగా వర్ణించబడింది. బాలమురళీ కృష్ణ రూపములు రాజకీయవేత్త తత్వ వేత్తలుగా పేర్కొన బడుతుంది. మొదట జననంనుంచి రాసక్రీడవరకు తర్వాత కురుక్షేత్ర యుద్ధరంగంలో గీతాబోధ, రాధాకృష్ణ ప్రేమతత్వం వరకు ప్రదర్శితమవుతుంది. మణిపురి, శాస్త్రీయ, జానపద పద్ధతులలో కృష్ణలీల నాట్యం నిర్వహించ బడుతుంది.

దీనిలోని వివిధ నృత్యరీతులను శ్రీ భగవాన్ దాస్ సంగీతాన్ని శ్రీసునీల్ దత్తుగుప్తా శ్రీ ఇందర్ రజ్దన్ సమకూరుస్తారు.

## లుముంబా హత్యపట్ల డాక్టర్ రాజ్ బహద్దర్, తదితరుల నిరసన

హైద్రాబాద్, ఫిబ్ర 20

కాంగో ప్రధాని పాట్రిస్ లుముంబాను బెల్జియం దేశస్థులు హత్య చేసినందుకు తమ తీవ్ర వ్యతిరేకతను తెలుపుతూ శ్రీయుతులు రాజ్‌బహద్దర్ గౌడ్ ఎమ్ పి., జి. వెంకటస్వామి ఎం. ఎల్. ఏ. (ఐ. ఎన్. టి. యు. సి. ఉపాధ్యక్షులు) ఎం. ఎల్. అంజయ్య (ఆర్. టి. సి. ఉద్యోగుల సంఘ కార్యదర్శి), ఎం. ఎం హాషిమ్ (నేషనలిస్టు కాశ్మీర్ ఫ్రంట్ కార్యదర్శి), కె. ఎల్. మహేంద్ర, శ్రీనివాస్‌లాహోటి (అఫ్షియా సాలిడారిటి కమిటి కార్యదర్శి), అమోలర్ రాం, ఎం. ఎమ్. హెచ్ నియాజి ఒక సంయుక్త ప్రకటన చేశారు.

బెల్జియం వారు యీ హత్యకు కారకులైనా అంతర్జాతీయ సమితి, ముఖ్యంగా కార్యదర్శి హామర్‌షెల్డు బాధ్యతనుండి తప్పుకోలేరని, లుముంబా హత్యపట్ల స్వాతంత్ర్యప్రియులు, శాంతి కాముకులు, దేశభక్తులు తీవ్ర నిరసనను తెలియజేయాలని ఆ ప్రకటనలో కోరబడింది.

## లుముంబా హత్యకు రాష్ట్ర ప్రజాపార్టీ నిరసన

హైద్రాబాదు, ఫిబ్రవరి 20

ప్రజా పార్టీ సభ్యులు శ్రీ ఎస్. వి. కొండపి అధ్యక్షతన యిక్కడ చింతల బస్తీలో సమావేశమై కాంగో రిపబ్లిక్ ప్రధాని పాట్రిస్ లుముంబాను దారుణంగా హత్యచేసినందుకు నిరసిస్తూ తీర్మానం చేశారు.

హత్యకు బాధ్యులైన వారిని దయతలచకుండా దండించాలని యు. ఎన్. ఓ. చిన్న దేశాలను ప్రచ్ఛన్న యుద్ధ చదరంగంలో పావులుగా వాడుకోడానికి వీలులేకుండా చర్యలు తీసుకోవాలని, దేశాలమధ్య కలతలు యేర్పడకుండా విశ్వాసం యేర్పడునట్లు ఆ ప్రాంతాల శాంతి పరిస్థితులను పరిరక్షించాలని తీర్మానంలో కోరబడింది.

## నూతన ప్రభుత్వంలో సోవన్నాఫౌమాకు స్థానం

లావోస్ నూతన మంత్రిమండలి నిర్ణయం

సైగాన్, ఫిబ్ర 19

విశాల దృక్పథంతో యేర్పాటు చేయబడిన నూతన ప్రభుత్వంలో చేరుటకు యువరాజు సోవన్నాఫౌమాను అభ్యర్థించుటకు లావోస్ మంత్రిమండలి ఏకనిర్ణయం చేసినట్లు నేడిచట తెలిసింది మంత్రివర్గము గురువారం నాడు ప్రత్యేకంగా సమావేశమై యీనిర్ణయంలో యువరాజును కలియుటకు త్వరలో ఒక రాయబార వర్గం వెళ్ళగలదట.

## విజయవాడలో పారిశ్రామిక క్షేత్రం

వివిధ రంగాలందు ప్రగతికై ప్రయత్నం

విజయవాడ, ఫిబ్రవరి 20

పారిశ్రామిక క్షేత్రముల ఆవశ్యకతనుప్రజలుగుర్తించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిఠిస్థాపనా పథకాలను శీఘ్రముగా అమలుజరుపుచున్నది. ఇప్పటికే రాష్ట్రంలో 6 పారిశ్రామిక క్షేత్రాలు నెలకొల్పబడినవి తృతీయ ప్రణాళికలో 7 వ క్షేత్రము కూడ ప్రారంభింప బడగలదు. ప్రతి జిల్లాలోను కనీసం ఒక పారిశ్రామిక క్షేత్రాన్ని నెలకొల్పాలని, ప్రస్తుతమున్న పారిశ్రామిక క్షేత్రాలను విస్తృతం చేయాలని ప్రభుత్వం తలపెట్టింది.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య కేంద్రంగా ప్రసిద్ధిచెందిన విజయవాడలో పారిశ్రామిక కేంద్రం మిక్కిలి అభివృద్ధి చెందుచున్నది. ఈ పారిశ్రామిక క్షేత్రం విజయవాడకు 4మైళ్ళదూరంలోవిజయవాడ- మచిలీపట్టణం రహదారి సమీపాన 54 ఎకరముల స్థలముపై రు.22 లక్షల ఖర్చుతో ప్రారంభింపబడినది. 20 ఫాక్టరీభవనాలు, ఒక కార్యాలయ భవనం, ఒక కాంటీన్, తదితర భవనాలు యిదివరకే నిర్మింపబడినవి.

ఏ ఒక్క లఘు పరిశ్రమ కూడ దానంతటదే అన్ని సౌకర్యములను ఒనగూర్చుకోలేదు. కనుకనే లఘుపరిశ్రమలన్నిటికి సహాయకారిగా అన్ని అవసరాలను తీర్చుటకు ఒక సర్వీస్ సంస్థ అవసరం. భారతప్రభుత్వ లఘు పరిశ్రమల సర్వీస్ సంస్థ ఆధ్వర్యమున అట్టి సర్వీస్ సంస్థ ఒకటి యీ క్షేత్రములో నెలకొల్పబడినది.

మోల్డర్ శిక్షణకేంద్రములు, చర్మ వస్తువుల ఉత్పత్తి-శిక్షణ విభాగము లైస్కిల్ విడి భాగాల ఉత్పత్తి విభాగాలను రాష్ట్ర పరిశ్రమలశాఖ ఇచట నెలకొల్పింది.

లఘు, గృహ పరిశ్రమల పరిశోధక సంస్థను స్థాపించుటకు ఒక భవన నిర్మాణం దాదాపు పూర్తి అయినది. ఈ సంస్థ లఘు, గృహ పరిశ్రమలకు సంబంధించిన వివిధ విషయాలను చేపడుతుంది.

## ఎల్లారెడ్డి తాలుకాలో పంచాయతి ఎన్నికల ఫలితాలు

నిజామాబాద్, ఫిబ్ర 20

ఆత్మకూరు:- అధ్యక్షులు శ్రీ డి. నారాయణరెడ్డి, ఉపాధ్యక్షు: శ్రీ సీతారాం, నాగరెడ్డిపేట:- అధ్యక్షులు శ్రీ మాణిక్యరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ నారాయణరెడ్డి, చినూరు:- అధ్యక్షులు శ్రీ నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ రామకృష్ణయ్య, తెట్టిపల్లి సంగరెడ్డిపేట:- అధ్యక్షులు శ్రీ యల్. కేశవరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ రేపూరు గుండయ్య, రూలుతుమ్మెరా:- అధ్యక్షులు శ్రీ మాణిక్యరెడ్డి ఉపాధ్యక్షులు: శ్రీ రాంచంద్రగౌడు, లింగంపేట:- అధ్యక్షు: శ్రీ బాలగౌడు ఉపాధ్యక్షులు శ్రీ అంజయ్య, పోల్కంపేట:- అధ్యక్షులు శ్రీ రాజయ్య, ఉపాధ్యక్షులు శ్రీ పొన్నయ్య, నెల్లుట్లా:- అధ్యక్షులు శ్రీ అయ్యలరాజయ్య, ఉపాధ్యక్షులు: శ్రీ కూరవీరయ్య, పోతాయపల్లి:- అధ్యక్షులు శ్రీ రామలింగం, ఉపాధ్యక్షులు: శ్రీ పోచయ్య. (మా.వి.)

## శిరుకొండ అడవిలో శివాలయం

శివరాత్రి ఉత్సవం

నిజామాబాదు, ఫిబ్ర 20

ఆర్మూరు తాలిసిరుకొండ గ్రామంనకు ఆరుమైళ్ల దూరములోని ఒక కొండపై వున్న శివాలయంలో శివరాత్రి ఉత్సవాలు యీ ఏడు పెద్దపెట్టున జరిగినవి ఈ శివాలయంను శ్రీరామచంద్రుడే నిర్మించెనని భావించబడు చున్నది. నాల్గువేల యాత్రికులు వచ్చిరి. ఈ కొండపై ఒక నీళ్ళ గుండం ఉన్నది. మొత్తం యాత్రికులు దీనినేస్నానపానాదులకు వాడుకోవడం జరిగింది. ఉత్సవాల సమయమున ఆరోగ్యశాఖ సిబ్బంది రానందున భాగేనీళ్ల కొరకు యాత్రికుల పలు కష్టములకు గురిఅయినారు. అక్కడఒకేఒకచిన్నదర్మశాలయున్నది ప్రభుత్వం జిల్లా పరిషత్తు ద్వారా ఒక బావి యింకొక ధర్మశాల ఏర్పాటు చేయటం ముఖ్యమని తలంచబడుచున్నది. ఆటవీశాఖ ఈ ఆలయమునకు 25 ఎకరముల స్థలము కేటాయించాలి. కొండపై కొన్ని చిన్నములు యున్నవి. వాటిని చూచిన రామాయణములోని కొన్ని ఘట్టములు జ్ఞాపకము వచ్చును. దేవాదాయ ధర్మాదాయశాఖ అధికార్లు యాత్రికులకు యీ దేవాలయం ఉపయోగపడునట్లు కృషిచేయాలని ఈ ప్రాంతీయులు ఆశిస్తున్నారు.

## కాంగో సమస్య పరిష్కారం

ఉపరాష్ట్రపతి సలహా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

బెల్జియనులు కాంగోలో ఉన్నంత కాలము కాంగో సమస్య పరిష్కరింపబడదని మొన్న ఇక్కడ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వర్ల్డు అఫేర్సులో మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రకటించారు.

కాంగోలో ఐక్యరాజ్యసమితి క్లిష్ట పరిస్థితుల నెదుర్కొన్నదని విషయం తప్పక సమితియేపరిష్కరించ గలదని ఆయన నమ్మకం వెలిబుచ్చారు.

భారత దేశము యుద్ధముల ద్వారా తమసమస్యలను పరిష్కరించబోదని, అలా అయి యుండినచో గోవాను తమ సైనిక బలముతో బలవంతముగా ఆక్రమించుకో గల్గేదని, ఆదేరీతిగానైనా భారత దేశ సరిహద్దు సమస్యల నెదుర్కొని వుండేదని డా॥ రాధాకృష్ణ భారతదేశాంగ విధానము గురించిమాట్లాడుతూ అన్నారు.

ప్రపంచ ప్రజలంతా తమ తమ పరిధులను మరచి ఏకమైనపుడే స్థిరమైన ప్రపంచ శాంతి నెలకొనగలదని డా॥ రాధాకృష్ణన్ సూచించారు.

## ఇంజనీరింగ్ కార్మికుల సంతాప ప్రకటనలు

హైద్రాబాదు, ఫిబ్రవరి 20

సైంటిఫిక్ యింజనీరింగ్ కార్మికుల సంస్థ సర్వసభ్య సమావేశం యీ నెల 14 న శ్రీ కె. ఎల్. మహేంద్ర అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కాంగోప్రధాని పాట్రిస్ లుముంబాను దారుణంగా హత్యచేసినందుకు నిరసన తెలుపుతూ ఆయన మృతికి సంతాపం ప్రకటిస్తూ దీనికి బాధ్యులైన వారిపై చర్య తీసుకోవాలని కోరబడింది. కార్మిక నాయకుడు శ్రీ సోమయాజుల మృతికి విచారిస్తూ మరో సానుభూతి తీర్మానం చేయబడింది.

## కొనుగోలుదార్లు కోరే డిజైన్లను ఉత్పత్తి చేయాలి

చేనేత పారిశ్రామికులకు మంత్రి కొండా లక్ష్మణ్ సలహా

హైద్రాబాదు, ఫిబ్ర 20

పద్మశాలి హాస్టల్‌లో యీ నెల 16 న శ్రీ పావర్ విఠల్ రావు అధ్యక్షత జరిగిన హైద్రాబాదు చేనేత పారిశ్రామిక కేంద్ర సహకార సంస్థ సమావేశాన్ని రాష్ట్ర లఘు పరిశ్రమల మంత్రి ప్రారంభించారు. ఆయనచేసిన ప్రసంగంలో సంస్థచేస్తున్న కృషికి సంతృప్తిని ప్రకటిస్తూ చేనేత పని వారెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోబడుతున్నాయని వెల్లడించారు.

తెలంగాణా ప్రాంతంలోని చేనేత పారిశ్రామిక సహకార సంస్థలకు రిజర్వు బ్యాంకు 21 లక్షలు రూపాయలు పెట్టుబడికిగాను ఋణంమంజూరుచేసిందని దానితోకొనుగోలుదారులఅభిరుచుల దృష్ట్యా కొత్త (నమూనా) డిజైన్లు రూపొందించడానికి శ్రమించవలసిందని సభ్యులకు మంత్రి శ్రీ లక్ష్మణ్ హితవు చెప్పారు.

ప్రారంభంలో శ్రీ విఠల్ రావు సభ్యులకు స్వాగతంచెప్పి సంఘ కార్యకలాపాలను వివరించి చేనేత పరిశ్రమ యెదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు.

సంఘ నివేదిక, ఆదాయ వ్యయాల పట్టిక (బ్యాలెన్స్ షీట్)లను సభ్యులు ఆమోదించిన తర్వాత జరిగిన కార్యవర్గ ఎన్నికలలో యీ క్రింది వారు ఎన్నికైనారు:

అధ్యక్ష ఉపాధ్యక్ష పదవులకు శ్రీ పావర్ విఠల్ రావు, శ్రీ జి. ఎస్. పంతులు, శ్రీ చెన్నజ్ఞానోబా ప్రభృతులు ఎన్నికైనారు.

లెక్కల తనిఖీరుసుము గురించి, నూలు సరసమైన ధరలకు సరఫరా చేయాలని, ప్రాథమిక సంఘాలకు ఎన్నికైన కార్యదర్శులకుశిక్షణ యిచ్చే విషయములోనూ సమావేశములో తీర్మానాలు చేయబడినవి.

శ్రీ బి. వెంకట నర్సయ్య వందన సమర్పణతో సమావేశము సమాప్తమైనది.

## చరిత్ర, భూగోళ పరిశోధకులు

భారత ప్రభుత్వ స్కాలర్ షిప్పులు

న్యూఢిల్లీ, ఫిబ్ర 20

భారత ప్రభుత్వం వారు ఒక నిర్ణాయక సంఘం సిఫార్సుపై చరిత

## = వాణిజ్య వాణిజ్యము =

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్ ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు ఫోన్ నెం. 4412

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (క్వింటల్ ధరలు)

| | |
|---|---|
| జానకరాలు | 53-00 55-50 |
| గర్కులు | 48-00 52-00 |
| పాలకుంటలు | 63-00 65-00 |
| 24 నంబర్లు | 62-00 65-00 |
| బంగారుతీగెలు | 66-00 69-00 |
| గుజ్జులు | 54 00 56.60 |
| గొట్టెలియ్యం | 47-00 51-00 |
| కుసుమలియ్యం | 59-00 59-00 |
| దొడ్డలియ్యం | 52-50 53-50 |
| వెంబర్లు కొ. | 55-00 58-00 |
| పాంబర్లు | 64-50 69-50 |
| కొత్తపాంబర్లు | 69-00 65-00 |
| మాకలు | 31-00 42-00 |
| వరంగల్ సాం. పా. | 74-50 75-00 |
| బన్సీ గోధుమలు | 60-00 62-00 |
| కున్నులు | 54-75 56-00 |
| కందులు పెద్దవి | 37-50 39-00 |
| కందులు చిన్నవి | 33 50 35-75 |
| మినుములు | 52-00 54-00 |
| నెవగలు | 44-00 45-50 |
| తెల్లం కొ. | 29-00 34-00 |
| పెసర్లు కొ. | 51-00 54-00 |
| తెల్ల జొన్నలు | 38-00 48-00 |
| ప. జొన్నలు | 31-75 32-25 |
| మిరపకాయలు | 95-00 150-00 |
| పసుపు | 90-00 90-50 |
| ఉల్లిగడ్డ కొ. | 12-00 18-00 |
| చింతపండు కొ. | 50-00 58-00 |
| నల్ల వులువలు | 180-00 185-00 |
| తెల్లనువ్వులు | 125-00 148-00 |
| పద్దలు | 41-00 43-00 |
| పెద్ద కందిపప్పు | 54-00 55-00 |
| చిన్న కందిపప్పు | 48-00 50-00 |
| నెనగపప్పు | 57-00 58-50 |
| పెసరపప్పు | 66-00 67-00 |
| మినుపపప్పు | 70-00 71-00 |
| ఆముదాలు | 61-00 63-00 |
| లంకపిండి | 39-75 40-00 |
| ఇలాతిచాన చి. 1కి | 81-00 81-50 |
| యెర్రనువ్వులు | 120-00 122-00 |
| యెర్ర జొన్నర్లు | 48-00 52-00 |
| అల్లం | 40-00 53-00 |
| యెల్లిగడ్డ | 34-00 43-00 |
| పల్కునూనె | 200-00 |
| ధనియాలు | 88 00 88-50 |
| పల్లికాయలు | 64-000-006 |
| శర్కరిగోదుమలు | |
| లంకపప్పులు | 39-00 |
| యెర్రగోధుమలు | 42-00 43-00 |

# స్థానికవార్తలు

హైద్రాబాదు విద్యార్థి సంఘం ఆధ్వర్యమున ఫిబ్రవరి 21 న సాయంత్రం 5 గంటలకు తిలక్ రోడ్ నందలి సరోజినీదేవి హాల్‌లో జోహాన్ సబాస్టిన్ చే పశ్చిమ సంగీత కార్యక్రమం నిర్వహింపబడగలదు. కార్యక్రమంలో పాల్గొను కళాకారులు బర్లిన్ ఛేంబర్ ఆఫ్ క్వార్టెట్ చెందినవారు. ప్రస్తుతం వీరు భారత దేశంలో పర్యటిస్తూ యింతవరకు ఢిల్లీ, కలకత్తా, బెంగ్లూరు నగరాలందు ప్రదర్శన లిచ్చారు.

## నగర వార్తలు

### పోలీస్ లాఠీచార్జిపై హైద్రాబాదు విద్యార్థిసంఘ కార్యదర్శి విమర్శ

హైద్రాబాద్ విద్యార్థిసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. శ్రీహరి అమెరికా సమాచార గ్రంథాలయం ముందు పోలీస్ జరిపిన లాఠీచార్జిని తీవ్రంగా విమర్శించారు.

పాట్రిస్ లుముంబాను హత్య చేసినందుకు హైద్రాబాదు ప్రజలు నిరసన ప్రదర్శనలు జరుపుచుండ పోలీస్ లాఠీచార్జిచేయుట అక్రమమని గౌరవనీయులైన శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ కొల్లా వెంకయ్య, డా॥ రాజ్ బహద్దర్ గౌడ్‌వంటి శాసన సభ్యులను సహితం అమానుషంగా కొట్టుట సహించరానిదని ఆయన అన్నారు.

### మోటూరులో విద్యార్థి సైనిక శిబిరం

విద్యార్థుల కృషికి జిలాజడ్జి ప్రశంస

మచిలీపట్నం, ఫి 20

"ఏదేశమయినా పురోభివృద్ధి చెందాలంటే క్రమశిక్షణ, సత్ప్రవర్తన కలిగిన యువకులెంతయినా అవసరం. అందువల్లనే మన జాతీయ ప్రభుత్వం విద్యార్థులకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటుచేస్తోంది. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసినందుకు అభినందిస్తున్నాను" అని నిన్న కృష్ణాజిల్లా మోటూరు గ్రామంలో జరిగిన విద్యార్థి సైనిక శిబిర వీడ్కోలు సభలో ప్రసంగిస్తూ జిల్లా జడ్జి శ్రీ జె. యస్. వ్యాఘ్రేగారు పేర్కొన్నారు.

ఈనెల 1వ తేదీనుండి జరుగుతున్న యీ శిబిరాన్ని మచిలీపట్నంలోని 9వ ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసరు శ్రీ కరింగారు మోటూరు పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ ఘంటా కృష్ణమూర్తిగారి సహకారంతో నిర్వహించారు. తూర్పు కృష్ణాలోని 18 హైస్కూళ్ళనుండి సుమారు 500 మంది విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ప్రతిరోజూ శిక్షణతో పాటు మోటూరునుండి శేరిగొల్వేపల్లి వరకుగల 8 మైళ్ళదూరం మట్టిరోడ్డును విద్యార్థులు నిర్మించారు. రోడ్డు విలువ సుమారు 9 వేల రూపాయలుంటుందని అంచనావేయబడింది. యీ కృషిలో మోటూరు, శేరిగొల్వేపల్లి గ్రామస్థులు, పంచాయతీ అధ్యక్షులు విద్యార్థులకెంతో చేయూత, ప్రోత్సాహాన్ని ఇచ్చారు.

ఈనెల 14న విద్యార్థులు నిర్మించిన 8 మైళ్ళ మట్టి రోడ్డుకు కృష్ణా జిల్లా జడ్జి శ్రీ వ్యాఘ్రేగారు సాయంత్రం ప్రారంభోత్సవం జరిపి వీడ్కోలు సభకు అధ్యక్షత వహించారు. అంతకు ముందు ఆయన విద్యార్థి సైనిక వందనాన్ని స్వీకరించారు.

మోటూరు సమితిఅధ్యక్షులు శ్రీ ఘంటా కృష్ణమూర్తి తమ స్వాగతోపన్యాసములో విద్యార్థులకృషిని ప్రశంసించారు. యీ శిబిరంవల్ల గ్రామస్థులలో స్వయంకృషి, ఆత్మ విశ్వాసాలు మరింత పెంపొందాయని, ఇలాంటి శిబిరాలను మరికొన్ని ఏర్పాటుచేయవలసిందిగా ఆయన కెప్టెన్ కరింగారిని కోరారు.

అధ్యక్షులు శ్రీ వ్యాఘ్రేగారు మాట్లాడుతూ విద్యార్థులు చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో పవిత్రమైనదనీ, శ్రమకష్టంద్వారా విద్యార్థులు రోడ్డు నిర్మించడం ఎంతయినా అభినందనీయమని అన్నారు. "ఏదేశమయినా అభివృద్ధి చెందేటందుకు క్రమశిక్షణ, సత్ప్రవర్తన కలిగిన యువకులెంతైనా అవసరం అందువల్లనే మన జాతీయ ప్రభుత్వం విద్యార్థులకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తోంది. యీ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొన్నందుకు అభినందిస్తున్నాను" అనికూడ శ్రీ వ్యాఘ్రేగారన్నారు. జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ కె. వి. భాస్కరరావు, ఫిఫ్ క్యాంపు ఆఫీసరు శ్రీ వి. ప్రభాకరరావు, మోటూరు హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ కృష్ణమూర్తి గారలు కూడ అభివృద్ధి కార్యక్రమాలలో విద్యార్థుల పాత్రనుగూర్చిప్రసంగించారు.

గుడివాడ పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కటారి సత్యనారాయణగారు బహుమతులను పంచిపెట్టారు. శిబిర నిర్వహణలో నిడుమోలు హైస్కూలుకు మొదటి బహుమతి, మొవ్వ హైస్కూలుకు రెండవ బహుమతి, కాజ హైస్కూలుకు మూడవ బహుమతులు లభించాయి. నిడుమోలు హైస్కూలు టీచరు శ్రీ కె. వి. పరిభాకరరావుగారు ఉత్తమ శిబిర నిర్వాహకులుగా నిర్ణయింపబడ్డారు. శక్తిసామర్థ్యాలకు; వైజ్ఞానికప్రదర్శనలకు విద్యార్థులకు బహుమతులివ్వబడ్డాయి. కెప్టెన్ కరింగారివందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# గ్రామాల ఆరోగ్యానికి వైద్యులుశ్రద్ధచూపాలి.

## దేశీయ వైద్యుల తృతీయ మహాసభలో ముఖ్య మంత్రి సలహా

నెల్లూరు, ఫిబ్ర 20

ప్రజలకు దేశీయ వైద్యవృత్తి నవలంబించి వారిపై విశ్వాసం యేర్పడటానికి యీ తరగతికి చెందిన వైద్యుల గౌరవ ప్రతిపత్తులను పెంపు చేయడానికి ప్రభుత్వం అన్ని విధాల ప్రయత్నించగలదని రాష్ట్ర ముఖ్యమంత్రి నిన్న యిక్కడ ప్రకటించారు.

ముఖ్య మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న యిక్కడజరిగిన దేశీయ వైద్య సంస్థ రాష్ట్రశాఖ తృతీయ మహాసభ కార్యక్రమాలను ప్రారంభించారు. దేశీయ వైద్యమునకు ప్రాచీన కాలంలో అసమానమైన పేరు ప్రతిష్ఠలు దేశంలో నెలకొని ఉన్నాయనటానికి గౌతమబుద్ధునికి వ్యాధి నివారణార్థం మనవైద్యులు చేసిన చికిత్సా పద్ధతిని గురించి వింటేనే చాలునని ఆ విలువ పరిస్థితుల ప్రభావం వల్ల దేశంలో మరుగున పడటం తటస్థించిందని ముఖ్య మంత్రి చేసిన ప్రసంగంలో పేర్కొంటూ తాను కీ. శే. టంగుటూరి ప్రకాశం పంతులుగారి మంత్రి వర్గంలో ఆరోగ్యశాఖను నిర్వహించిన సమయంలో వీని పునరుద్ధరణకు కొన్ని పద్ధతులను సూచించటం జరిగిందని అన్నారు.

యీ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాలను అమలు జరుపుటలో యీ శాఖ మంత్రిగా వ్యవహరించిన శ్రీ కళా వెంకట్రావు శ్రద్ధ తీసుకొని పనిచేశారు. దేశంలో వైద్యచికిత్సకు సంబంధించిన వివిధ విధానాలు రూపొందివున్నవన్నది అందరెరిగినదే. ఈ మహాసభలో దేశీయ వైద్యమును అభివృద్ధిచేసే విషయంలో తీసుకొనే నిర్ణయాలపట్ల ప్రభుత్వ స్థాయిలో గమనించుటకు వీలుగా వాటిని పరిశీలించవలసిందని ఆరోగ్యశాఖ మంత్రితో చెబుతానని ఆయన అన్నారు. గ్రామాలలో వైద్య సహాయం లభించనేసే విషయం ప్రభుత్వానికి ఒక ముఖ్య సమస్యగా తయారైందని దానికి కారణం చాలినంత మంది వైద్యులు లభించకుండటమే యని శ్రీ సంజీవయ్య వివరిస్తూ యీ వృత్తి విద్యలో శిక్షణ పొందిన వారు సమృద్ధిగా లభిస్తే ఈ చిక్కులు తీరడానికి వీలుంటుందని యీ వృత్తి అభివృద్ధి చెందడానికి ఆస్కార మేర్పడుతుందని చెప్పారు. గ్రామీణుల ఆరోగ్య విషయంలో శ్రద్ధతీసుకోవలసినదని వైద్యులకు సమావేశంలో ఆయన విజ్ఞప్తి చేశారు. ఆహ్వాన సంఘ అధ్యక్షులు డా॥ జె. నారాయణయ్య ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. సమావేశానికి అధ్యక్షత వహించవలసిన డా॥ కళా వెంకట సుబ్రహ్మణ్యం అకస్మాత్తుగా మృతిచెందినందున ఆయన అధ్యక్ష ప్రసంగం సభలో చదువబడినది.

అధ్యక్షుని ప్రసంగంలో దేశీయ వైద్యవిధానం అభివృద్ధి చెందడానికి, వీలుగా పరిశోధనాది కార్యక్రమాలు సాగించడానికి అనువైన యేర్పాట్లు చేస్తూ దేశీయ వైద్యులకు వృత్తిలో ప్రముఖస్థానం లభించుటకు దోహదం చేయవలసిందని ప్రభుత్వాన్ని కోరనైనది. డా॥ ఎం. విశ్వేశ్వరశాస్త్రి యీ సందర్భములో యేర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌కు ప్రారంభోత్సవం చేశారు.

### కవిగాయకుల సన్మానం

విజయవాడలో ప్రాచీన గ్రంథ మండలిచే

విజయవాడ ఫిబ్ర 20

ప్రముఖ వైణిక విద్వాంసులు శ్రీ పాతూరి శ్రీహరి శర్మ స్థానికరచయిత శ్రీ పులిపాక జగన్నాథరావు ప్రభృతులకు యీమధ్య ప్రాచీన గ్రంథమండలి ఆధ్వర్యాన యిక్కడ సన్మానం జరిగింది. కార్యక్రమానికి శ్రీ సి. హెచ్. రామమూర్తి అధ్యక్షత వహించారు.

సన్మానితులకు మండలి సంపాదకులు శ్రీ మన్నవ వేంకట రాధాకృష్ణశర్మ శేరి నూటపదహార్లు, పండితశాలువలుయిచ్చి సత్కరించారు ఈ సందర్భంలో ప్రముఖుల వద్దనుంచి వచ్చిన శుభాకాంక్షలు సభలో చదవబడినవి. శ్రీ పాతూరి సూర్యనారాయణ అతిథుల శక్తి సామర్థ్యాలను పేర్కొంటూ ప్రసంగించారు.

### ఆయుర్వేదంపై ప్రభుత్వానికి శ్రద్ధ తక్కువ

తెలంగాణా ఆయుర్వేద వైద్యుల అభిప్రాయం

హైదరాబాద్, ఫిబ్రవరి 20

తెలంగాణా ప్రాంతీయ ఆయుర్వేద వైద్యుల సంఘ సభ్యులు మొన్న సమావేశమై ఆయుర్వేద వైద్యంపై ప్రభుత్వంతగినంతశ్రద్ధతీసుకోవటంలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ ఒక తీర్మానం చేశారు.

సంఘ అధ్యక్షులు శ్రీ డి. హనుమంతరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆయుర్వేదీయుల యిబ్బందులను తెలుపుతూ వారికోర్కెలను వివరిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖల మంత్రికి ఒక మెమొరాండం అందచేయుటకు అధ్యక్షునికి సభ్యులచే సమావేశములో అధికారమీయబడింది.

వచ్చేనెల రెండవవారంలో సంఘ వార్షిక మహాసభ జరుపుటకు సభ్యులు నిర్ణయం తీసుకొన్నారు.

మహాసభ యేర్పాట్ల నిమిత్తం శ్రీ డి. హనుమంతరావుఅధ్యక్షతన మరో ముగ్గురి సభ్యులతో ఒక సన్నాహ సంఘం నియమించబడింది.

### అభివృద్ధి నోచుకోనివి లఘుపరిశ్రమలే

రాష్ట్ర లఘుపరిశ్రమల సంస్థ ప్రతినిధి సమీక్ష

విజయవాడ, ఫిబ్ర 20

కేంద్ర ప్రభుత్వం దిగుమతుల విషయంలో అనుసరిస్తున్న వైఖరి, పారిశ్రామిక వర్గాలకు ప్రయోజన కారిగా లేదన్న విమర్శకు గురిఅయినట్లు భావించబడుచున్నది.

రాగిలోహంకు చెందిన ముడి పదార్థాలు దిగుమతి చేసుకొనేందుకు రెండు కోట్లరూపాయలు కేటాయించటం జరిగిందని ఈమొత్తములో ఈ రాష్ట్రమునకు వార్షికంగా 5 లక్షలు రూపాయలు మాత్రం లభించే అవకాశం కల్పించబడిందని రాష్ట్ర లఘు పరిశ్రమల సంస్థకు చెందిన ప్రతినిధి ఒకరు యిక్కడ వెల్లడించారు.

ప్రారంభించబడ్డ పరిశ్రమలన్నీ వాటి మనుగడకొరకు అనవరతం తహతహలాడే స్థితిలో ఉన్నవని వీటి సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చెందడానికి వీలు కల్పించకుండానే ప్రభుత్వంకొత్తపరిశ్రమలు నెలకొల్పేందుకు ప్రజలకువీనిలోమంచిభవిష్యత్తు, అశలుకలిగే విధంగా ప్రోత్సాహమిస్తున్నదని ఆయన వివరించారు.

రాష్ట్ర జిల్లాలలోని ప్రతిముఖ్యనగరములోను పెద్దమొత్తాలుగా ద్రవ్యం వెచ్చించి పారిశ్రామిక వాడలు నిర్మించబడుచున్నవి. ముడిసరుకు సరఫరా అందకపోవటంతోపాటు పరిశ్రమలకు అయ్యేబొగ్గుకొరత సమస్యను గూడ ఎదుర్కొనవలసి వస్తున్నది.

యీ క్లిష్టావస్థలను తొలగించేందుకు ప్రభుత్వము యేలాంటి నివారణోపాయాన్ని అన్వేషించలేదని ఆయన అన్నారు.

లఘు పరిశ్రమలకు చెందిన 105 రూపాయలులాంటి బహుస్వల్ప మొత్తాలకుకూడా రాష్ట్రంలో ముడిసరుకుల దిగుమతి లైసెన్సులు లభించినవి. ఇంతచిన్న మొత్తాలకు విదేశాలనుంచి సరుకును దిగుమతిచేసుకోవడం సాధ్యమయ్యే పనికాదు. రాష్ట్రంలో యీ విధంగా దిగుమతిలైసెన్సులవల్లలాభం పొందే పరిశ్రమంటూ వుండేదని ప్రతినిధి తెలిపారు.

### అన్వరుల్ ఉలూం కళాశాల వార్షికోత్సవం

అన్వరుల్ ఉలూం కామర్స్ డిప్లొమా సాయంకళాశాల వార్షికోత్సవం బుధవారంనాడు జరుపబడినది. రాష్ట్ర మంత్రి డా॥ ఎమ్. చెన్నారెడ్డి యీ ఉత్సవాలలో ముఖ్యాతిథులుగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సయ్యద్ అలీ అక్బర్ అతిథులకు స్వాగతం చెప్పారు. కళాశాల వివిధాభివృద్ధులను గూర్చి వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ఎమ్. ఏ బాసిత్ నివేదికలో తెలియజేశారు. విద్యార్థి సంఘాధ్యక్షులు కూడ యీ సందర్భమున ఉపన్యసించారు.

డా॥ ఎమ్. చెన్నారెడ్డి వివిధ పోటీలందు నెగ్గిన విద్యార్థులకు బహుమతులను పంచారు. విద్యార్థిసంఘ కార్యదర్శి కృతజ్ఞత శాఖివందనాలతో కార్యక్రమం సమాప్తమైంది.


## ప్రకటన

ఇందుమూలమున ఎల్లరకు తెలియ చేయడమేమనగా గగన్ పహాడ్ తా॥ గర్కి, జిల్లా హైదరాబాద్ గ్రామంలో తరిభూములు సర్వే నెం. 255 తరి ఒకయకరం 35 గుంటలు మహాసిల్ రూ. 52, సర్వే నెం. 256 తరి ఒకయకరం 18 గుంటలు మహాసిల్ 40-8-0 మరియు 254 సర్వే నెం. రెండు ఎకరాల 8 గుంటలు మహాసిల్ 60 రూపాయలుగల వాటిపై మేము చాలదినముల నుండి రక్షిత కౌలుదారులము (మహాపూజ్‌లగార్దార్) కాని అట్టిభూములను శ్రీ కిఫాయతుల్లాఖాన్‌గారు సదరు భూములను తన భార్యా పిల్లలపేర కబ్జాఇచ్చి వారిని యజమానులుగా చేసిన తర్వాత శ్రీ నజీరహ్మద్ సాహెబ్ నివాసము జేరూన్ దబీర్‌పుర హైదరాబాద్‌గారి పేర అమ్మప్రయత్నించుచున్నాడు. ఇది మాకు నష్టము కావున జనాబ్ కిఫాయతుల్లా సదరు భూములను అమ్ముటకుగాని శ్రీ నజీర్ అహ్మద్‌గారు కొనుటకుగాని ఏవిధమైన చట్టహక్కులు లేవు. చట్టమును ధిక్కరించి మమ్ముల నష్టపెట్టినయడల మాకగు నష్టమునకు బాధ్యులగుదురని హెచ్చరిస్తున్నాము.

ఇట్లు
(1) సత్తెయ్య వల్దు యల్లయ్య
(2) నర్సయ్య తమ్ముడు బాలయ్య
గగన్ పహాడ్ గారల పేరగున
కె. వెంకటాచలం
అడ్వొకేట్
8-4-458 నారాయణగూడ, హైదరాబాద్.


మొదటి పేజీ తరువాయి

ఇంగ్లీషు టైపురైటింగ్ - గంటకు 40 పదముల వేగం

ప్రథమ శ్రేణి: 340 62 90 91 481 749 54 56 97 872 74 87 1074 1192 1279 83 1332 1538 44 1606 12 13 19 1733 38 42 1849 1975 2138 45 75 78 87 93 2201 21 32 35 40 64 78 87 90 94 99 2300 2304.

ద్వితీయ శ్రేణి: 40 117 67 363 68 88 466 67 68 72 80 82 743 48 51 67 71 76 77 78 82 84 88 90 99 803 6 13 21 58 62 75 77 99 908 1012 75 81 1126 30 91 95 1200 84 1337 99 1410 24 25 1534 37 48 1603 4 11 15 75 80 1703 6 18 22 39 1850 51 1914 16 80 2139 40 52 56 63 65 71 73 74 81 84 88 90 94 2207 10 13 24 25 31 36 42 43 50 54 59 61 62 66 68 69 91 2307 8 11.

తృతీయ శ్రేణి: 39 41 51 106 7 12 16 20 63 64 66 68 341 45 57 69 70 71 72 78 79 87 739 40 55 57 66 79 96 817 19 61 69 79 82 84 91 92 94 96 900 4 1078 80 1129 39 94 99 1291 1306 36 90 92 96 1406 8 14 18 1536 40 45 50 52 53 1608 82 83 84 1713 20 21 26 43 44 1852 1908 10 12 2134 36 41 42 59 68 77 80 83 85 96 99 2200 14 15 16 18 27 37 39 41 52 58 73 75 79 82 2301 6 12.

ఇంగ్లీషు టైపురైటింగ్ - గంటకు 50 పదముల వేగం

ప్రథమ శ్రేణి: 828 30 31 33 34 1555 2030 34 36 39.

ద్వితీయ శ్రేణి: 837 54 57 1087 89 1140 41 1300 2 1556 58 1610 87 91 1853 1981 89 94 96 2008 9 11 21 23 24 27 28 46 49 53 54 58 59 61.

తృతీయ శ్రేణి: 823 25 1299 1402 1692 1700 2032 41 42.

పై పరీక్షలందుపాల్గొనినఅభ్యర్థులు 1961 ఏప్రిల్ లో జరుగు పార్టుహోల్డ్, టైప్ (ఆంధ్ర) పరీక్షలకు అపరాధ రుసుం లేకుండా ఫిబ్రవరి 28 వరకు పరీక్ష ఫీజు చెల్లింపవచ్చును.


## బహుమతి బాండ్లు 3వ డ్రా

మూడవ బహుమతి బాండ్ల డ్రా 1-3-1961 బుధవారమునాడు దిగువ నుదాహరించిన 12 కేంద్రములలో ప్రతిదానికి ఎదురుగా పేర్కొనబడిన వరుస ప్రకారము జరుపబడును.

| కేంద్రము | రు. 100/- విలువ వరుసలు | రు. 5/- విలువ వరుసలు |
|---|---|---|
| బొంబాయి | E, H & V | AC, AH & AU |
| కలకత్తా | J, M & Q | AD, AJ & AR |
| న్యూఢిల్లీ | C & N | AG & AQ |
| మద్రాస్ | B, D & L | AP, AS & AT |
| బెంగుళూరు | U | AN |
| నాగపూర్ | F | AF |
| హైదరాబాద్ | G | AE |
| లక్నో | A | AK |
| పాట్నా | — | AB |
| అహమదాబాద్ | K | AM |
| జైపూర్ | — | AA |
| త్రివేంద్రం | — | AL |

ఈ డ్రా బహిరంగముగా జరుపబడును, అందరూ దయచేయవచ్చును. ప్రతి కేంద్రములోను డ్రా జరుపు ప్రదేశముల తరువాత ప్రకటించబడును.

డ్రా జరిగిన వెంటనే ఫలితములు పత్రికలలో ప్రకటించబడును. ప్రతి అమ్మకపు కార్యాలయమునందు బహుమతిపొందిన నెంబర్ల జాబితాలు ప్రదర్శించుటకు యేర్పాట్లు చేయబడును. ఈ కార్యాలయములయందు కాపీలుకూడా అమ్మకమునకు లభించును.

ప్రతి కాపీ వెల 5 న. పైసలు.

జాతీయ పొదుపు ఉద్యమము.

DA-60/691

24-2-1961 తేదీన మహత్తర విడుదల

శ్రీ వెంకట సాయి ఫిలిమ్స్ సమర్పించు
బి. వి. ప్రొడక్షన్స్‌వారి

"మాయామచ్ఛీంద్ర"

దర్శకత్వం: బాబూభాయ్ మిస్త్రి

రహత్ మహల్ హైదరాబాద్. చిత్రాటాకీస్ సికింద్రాబాద్.
మరియు లక్ష్మీ- వరంగల్.
ప్రతి రోజు 3 ఆటలు: 3-0, 6-30, 9-30.
వాణి ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

(Sri Krishna)


Edited and Published by N. Narotham Reddy for Golconda Publication Ltd. at Golconda Printing Press Hyderabad.


## సెంట్రల్ రైల్వే టెండర్ నోటీసు

1-4-1961 నుండి 31-3-1962 వరకు వార్షిక సెక్షనల్ కంట్రాక్టుల కొరకు 21-3-1961 మధ్యాహ్నం 12-0 గం. వరకు డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారు సీల్డు టెండర్లు కోరుచున్నారు:

దిగువ జోనులకు

(ఎ) ప్రతి పని రు. 50,000 లకు తక్కువ కాకుండా రిపేర్లు, మెయింటెనెన్సు పనులు.
(బి) ప్రతి పని రు. 5,000/- తక్కువ కాకుండా వుండే రిపేరు పనులకు బిల్డింగ్ వస్తువుల చిన్న మొత్తములలో సప్లయి చేయుట.

| క్రమ సంఖ్య | జోనల్ ప్రాంతము | పని యొక్క అంచనా మొత్తము | డిపాజిట్ పైకం | సప్లయి వస్తువుల అంచనా విలువ | డిపాజిట్ పైకం |
|---|---|---|---|---|---|
| | వెస్టరన్ డివిజన్ | | | | |
| (1) | హుసేన్ సాగర్ జంక్షన్‌నుండి విశాఖాబాద్ (హుసేన్ సాగర్ జంక్షన్, విశాఖాబాద్ మినహా) | 1,00,000/- | 2,500/- | 15,000/- | 400/- |
| (2) | విశాఖాబాద్ నుండి వాడి వరకు (విశాఖాబాద్ కలిపి మరియు వాడి మినహాయించి) | 1,00,000/- | 2,500/- | 15,000/- | 400/- |
| (3) | విశాఖాబాద్ నుండి భాల్కి (విశాఖాబాద్ మినహాయించి మరియు భాల్కితో సహా) | 1,25,000/- | 3,200/- | 15,000/- | 400/- |
| (4) | భాల్కినుండి పర్లీ వైద్యనాథ్ (భాల్కి మినహాయించి మరియు పర్లీ వైద్యనాథ్ కలిసి) | 1,25,000- | 3,200/- | 15,000/- | 400/- |
| (5) | సికింద్రాబాద్‌నుండి ద్రోణాచలం, (సికింద్రాబాద్ కాచిగూడ మధ్యగల భవనముల మినహాయించి) | 1,25,000/- | 3,200/- | 15,000/- | 400/- |
| | నారరన్ డివిజన్ | | | | |
| (6) | మన్మాడ్‌నుం జాల్నా (మన్మాడ్ మినహాయించి మరియు జాల్నాకలుపుకొని) | 1,25,000/- | 3,200/- | 25,000/- | 700/- |
| (7) | జాల్నానుండి పర్భని, (జాల్నా పర్భని మినహాయించి) | 80,000/- | 2,000/- | 20,000/- | 500/- |
| (8) | పర్లీ వైద్యనాథ్‌నుండి పూర్ణా (పర్భనీ కలుపుకొని మరియు పర్లీ వైద్యనాథ్, పూర్ణా మినహాయించి) | 1,25,000/- | 3,200/- | 25,000/- | 700/- |
| (9) | పూర్ణానుండి మడ్‌ఖేడ్ (పూర్ణా, మడ్‌ఖేడ్‌తో సహా) | 1,25,000/- | 3,200/- | 25,000/- | 700/- |
| (10) | మడ్‌ఖేడ్‌నుండి సికింద్రాబాద్ (మడ్‌ఖేడ్, సికింద్రాబాద్ మినహాయించి మరియు జానకంపేట, బోధన్ లైన్ కలుపుకొని) | 1,25,000/- | 3,200/- | 25,000/- | 700/- |
| (11) | మడ్‌ఖేడ్‌నుండి ఆదిలాబాద్ (మడ్‌ఖేడ్ మినహాయించి మరియు ఆదిలాబాద్ కలుపుకొని) | 1,00,000/- | 2,500/- | 30,000/- | 600/- |
| | ఈస్టరన్ డివిజన్ | | | | |
| (12) | సికింద్రాబాద్‌నుండి కాజీపేట, (కాజీపేట కలుపుకొని మరియు సికింద్రాబాద్, లాలాగూడాల మధ్య భవనములు మినహాయించి) | 3,33,000/- | 9,700/- | 93,000/- | 2,500/- |
| (13) | కాజీపేటనుండి డోర్నకల్ (కాజీపేట, డోర్నకల్ మినహాయించి) | 90,000/- | 2,300/- | 45,000/- | 1,100/- |
| (14) | డోర్నకల్‌నుండి విజయవాడ (డోర్నకల్ కలుపుకొని, విజయవాడ మినహాయించి) | 2,57,000/- | 6,500/- | 60,000/- | 1,500/- |
| (15) | డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్ మరియు సింగరేణి కాలరీస్, డోర్నకల్ మినహాయించి. | 1,55,000/- | 3,900/- | 36,900/- | 900/- |
| (16) | కాజీపేటనుండి బెల్లంపల్లి (కాజీపేట మినహాయించి మరియు బెల్లంపల్లి కలుపుకొని) | 2,76,000/- | 6,900/- | 68,000/- | 1,700/- |
| (17) | బెల్లంపల్లినుండి బలహార్ షా (బెల్లంపల్లి, బలహార్ షా మినహా) | 2,57,000/- | 6,500/- | 22,000/- | 600/- |

ఇతర వివరములు, టెండర్ ఫారములు, ప్రతిదాని ఖరీదు రు. 2/- (రెండు రూపాయలు) చెల్లించి, డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్‌నుండి 20-3-1961, మధ్యాహ్నం 12-0 గం॥ లోపు పొందవచ్చును.